

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 06 | సంచిక 299 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 26, సెప్టెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# న్యాయస్థానాల తీర్పుల్లో..

# నాణ్యత లోపం !



## గ్రూప్ వన్ ఫలితాలలో నిజాయితీ ఎంత అబద్ధం ఎంత

- అర్ధరాత్రి ఫలితాలు విడుదల చేయడం పలు అనుమానాలకు దారితీస్తుంది
- పూర్తిగా ఉత్తర్వులు వెలువడక ముందే ఫలితాలు విడుదల చేయడమేంటి
- గ్రూప్ వన్ ఉద్యోగాల కోటాలో మధ్యస్థంగా చొరబడుతున్న ఈడబ్ల్యూఎస్ కోట
- సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును ఏ కోణంలో డివిజనల్ బేంజ్ తప్పుపట్టారు
- అభ్యర్థుల ఆధారాలను వెబ్సైట్లో పెడితే ఇన్ని తిప్పలు ఉండేవి కాదు కదా!
- టీజీపీఎస్సీ చైర్మన్గా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(బుర్ర వెంకటేశం) నియామకం పూర్తి విరుద్ధం
- సీనియర్ ఆచార్యులను చైర్మన్ కు బదులుగా మెంబర్లుగా ఎంపిక చేయడం విడ్డూరం
- గతంలో విడుదల చేసిన ఫలితాలలో కోరంలోపం స్పష్టంగా ఉంది
- ఆన్సర్ షీట్స్ " కీ" సాధించిన మార్కులు ర్యాంకుల ఆధారాలను ఎందుకు వెబ్సైట్లో పెట్టడం లేదు : డాక్టర్ బరిగెల శివ








**డాక్టర్ బరిగెల శివ**

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ఉన్నత న్యాయస్థానం తుదితీర్పు వెలబడక ముందే మధ్యస్థంగా గ్రూప్ వన్ ఫలితాలను విడుదల చేసుకోమని ఆజ్ఞాపించడం ముమ్మాటికి అనుమానాస్పదంగా ఉందని డాక్టర్ బరిగెల శివ నిరుద్యోగుల ఆత్మగౌరవం సాక్షిగా తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. గత మూడు రోజుల క్రితం టీజీపీఎస్సీ సంస్థకు మధ్యస్థంగా మరో ముగ్గురు సభ్యులను నియమించడం కూడా పలు అనుమానాలకు దారితీస్తుందన్నారు. గతంలో ఫలితాలను విడుదల చేసిన టీజీపీఎస్సీ చైర్మన్ బుర్ర వెంకటేశం కోరంలోపం స్పష్టంగా ఉందని తెలిసినప్పటికిని ఫలితాలను విడుదల చేయడం ఆ తదుపరి ప్రస్తుతం కోరం సభ్యులను నింపుతుండడం ఫలితాల నాణ్యత ఎలా రూపుదిద్దుకుంటుందన్నారు. ముందస్తుగా ఉన్నత న్యాయస్థానం సింగిల్ బెంచ్ లో టీజీపీఎస్సీ తరఫున, ప్రభుత్వం తరఫున గ్రూప్ వన్ ఫలితాలకు సంబంధించిన ఆధారాలను న్యాయస్థానానికి సమర్పించినప్పటికిని అభ్యర్ధన కలిగిన అభ్యర్థులు కోర్టుకు సమర్పించిన ఆధారాలకు క్షేత్రస్థాయి వాదోపవాదనలు జరిపిన పిదప సింగిల్ బెంచ్ తుది తీర్పును విడుదల చేస్తూ గ్రూప్ వన్ ఫలితాలను రద్దు చేస్తున్నడమే కాకుండా అభ్యర్థుల కోరిక మేరకు రివాల్యుయేషన్స్ తో పాటు సంబంధిత ఫలితాల ఆధారాలను పున:పరిశీలించాలని ఉత్తర్వులు విడుదల చేయడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడిన టీజీపీఎస్సీ,ప్రభుత్వం ఎలాగైనా గతంలో విడుదల చేసిన ఫలితాల పంతం నెగ్గించుకోవాలని డివిజనల్ బెంచ్ లో కేసు వేయడం జరిగిందన్నారు. ఇదిలా ఉండగా గతంలో గ్రూప్ వన్ సంబంధించిన పేపర్ వ్యాల్యూషన్స్ అనేవి పదవులలో కొనసాగుతున్న అన్ని విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లతో మాత్రమే చేయించే వాళ్ళని కానీ ఇప్పుడు జరిగిన గ్రూప్ వన్ జవాబు పత్రాల మూల్యాంకనలో ఆయా విశ్వవిద్యాలయాల్లోని అసిస్టెంట్ ప్రొఫెసర్లతోపాటు డిగ్రీ కాలేజీలలో పనిచేస్తున్న అధ్యాపకులతో పేపర్లు దిద్దించడం లోపాలకు మచ్చుతునకగా మారిందన్నారు. అనర్హులను పదవి విరమణ పొందిన వాళ్లను జవాబు పత్రాల మూల్యాంకనకు వాడుకున్నట్లుగా ఆశవాహ అభ్యర్థులు పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నప్పటికిని సంబంధిత అధికారులు పేపర్ వాల్యుయేషన్ సభ్యుల జాబితాను గోప్యంగా ఉంచడం ఆశావాహ అభ్యర్థుల అనుమానాలను పూర్తిగా బలపరుస్తుందన్నారు. వాటన్నింటిని నివృత్తి పరుస్తూ ఆధారాలు బయటపెట్టాల్సిన ప్రభుత్వం, టీజీపీఎస్సీ అధికారులు తగిన ఆధారాలను

- మిగతా 2లో..



## మంత్రి కొండా సురేఖతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ

- బతుకమ్మ కుంట పునరుద్ధరణ శభాష్ అంటూ సురేఖ కితాబు
- ఎండోమెంటు భూముల పరిరక్షణకు హైడ్రా సాయం కావాలన్న మంత్రి
- సీఎం అనుమతితో చర్యలు తీసుకునేందుకు యత్నిస్తామన్న రంగనాథ్

2

## స్థానిక ఎన్నికలపై బిఆర్ఎస్ అప్రమత్తం

నేతలను అలర్ట్ చేసిన వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

ముఖ్యనేతలతో కెటిఆర్, హరీష్ రావుల టెలి కాన్ఫరెన్స్

వివరాలు 7లో



## అల్పపీడన ప్రభావంతో మళ్లీ వర్షాలు

- రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు
- హైదరాబాద్ వాతావరణకేంద్రం హెచ్చరిక
- ములుగు జిల్లాలో ఎడతెరిపి లేకుండా వాన

2

## పండగ వాతావరణంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

భీమదేవరపల్లి లో మార్పాటి సుధా అనే ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు గృహప్రవేశంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

2



వివరాలు 4లో

## అల్వాల్ నుంచి యాదగిరిగుట్ట

- పరిచయం లేని యువకులు
- ప్రేమ పేరుతో నయవంచన
- ముగ్గు బాలికలపై అత్యాచారం
- చివరకు పోక్సో కింద జైలుకు

2

## వృద్ధాప్య తల్లితండ్రులను పట్టించుకోకపోతే..

ఆస్తి అనుభవించే హక్కులేదు: సుప్రీంకోర్టు

5

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# న్యాయస్థానాల తీర్పుల్లో నాణ్యత లోపం ?

మొదటి పేజీ తరువాయి

కప్పిపుచ్చుతూ వాళ్లకు వాళ్లే సమర్థించుకుంటున్నారన్నారు.టీజీపీఎస్సీ చట్టంలోని నియమాల ప్రకారం టీజీపీఎస్సీ చైర్మన్గా సీనియర్ ప్రొఫెసర్ కు మాత్రమే అర్హతలు ఉంటాయని అలాంటిది ప్రస్తుతం టీజీపీఎస్సీ శాఖకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హోదాలో సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్ర వెంకటేశం కొనసాగడం టీజీపీఎస్సీ చట్ట నియమాలకు విరుద్ధమన్నారు.సింగిల్ బెంచ్ లో వాదోపవాదములు జరుగుతున్నప్పుడు ప్రభుత్వం తరఫున సమర్పించిన ఆధారాలను పూర్తిస్థాయిలో పరిశీలించిన ఉన్నత న్యాయస్థానం ప్రభుత్వ సమర్పించిన ఆధారాలను తప్పుపడుతూ విడుదల చేసిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా డివిజనల్ బెంచ్ లో టీజీపీఎస్సీ ద్వారా సమర్పించబడిన ఏ కొత్త రకమైన ఆధారాలను చూసి డివిజనల్ బెంచ్ మధ్యంతర ఉత్తరువులను విడుదల చేసిందో టీజీపీఎస్సీ అధికారులు స్పష్టంగా వెల్లడించాల్సి ఉందన్నారు.ప్రస్తుతం డివిజనల్ బెంచ్ లో సమర్పించిన ఆధారాలను ప్రభుత్వ పెద్దలు టీజీపీఎస్సీ అధికారులు ఎందుకు రహస్యంగా ఉంచుతున్నారన్నారు.గ్రూప్ వన్ ఫలితాలలో విడుదల చేయబడిన అర్హుల 562 మంది అభ్యర్థుల ఫలితాలను మధ్య రాత్రి విడుదల చేసిన టీజీపీఎస్సీ అధికారులు ప్రభుత్వం నేరుగా ఫలితాలు సాధించిన అభ్యర్థుల డాటా మొత్తం వెబ్సైట్లో పెడితే ఆశవాహ అభ్యర్థుల అభ్యంతరాలన్నీ నివృత్తి పరిచిన వాళ్ళు అవుతారుగా అంటూ సూచించారు.దానికి భిన్నంగా ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించాము డివిజనల్ బెంచ్ న్యాయం చేసిందని మధ్యంతరంగా ఫలితాలు విడుదల చేసిన ప్రభుత్వం కోర్టులో కేసు వేసిన అభ్యర్థుల వాదనలను తప్పుపట్టే విధంగా అభ్యర్థులతో పాటు ప్రతిపక్షాలు మాట్లాడేవి ఏదైనా ప్రభుత్వంపై బురద చల్లుతుందని సాంకేతాలు ఇస్తూ ప్రభుత్వ ఆధిపత్యం నిరూపణ చేసుకునే విధంగా అధికార అవకాశాన్ని తీసుకొని అధికారిక హోదాలో టీజీపీఎస్సీ అధికారి తప్పులకు పాల్పడినాడని తెలిసినప్పటికిని అట్టి తప్పిదాలను గ్రహించిన ప్రభుత్వం అధికారుల అభిప్రాయాలను,సూచనలను మాత్రమే పరిగణలోనికి తీసుకుంటూ వాళ్ల పనితీరును నిరూపణ చేసుకొనుట కొరకు తప్పును ఒప్పుగా నిరూపణ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు.ఆకాస్త సమయంలో ప్రభుత్వానికి ముందుకు పోతే నొయ్యి వెనక్కి పోతే గొయ్యి అనే గుందుగా చైర్మన్ బుర్ర వెంకటేశంను పరిరక్షించడమే పనిగా మారిందని దాని ఫలితమే సింగిల్ బెంచ్ విడుదల చేసిన ఉత్తర్వులను ఎందుకు అమలు పరచకుండా అట్టి ఫలితం అట్టి ఉత్తర్వులు తప్పని టీజీపీఎస్సీ ఎలా నిర్ధారణకు వచ్చిందన్నారు.సింగిల్ బెంచ్ విడుదల చేసిన ఉత్తర్వులను తప్పుపడుతూ డివిజనల్ బెంచ్ లో కేసు వేసిన ప్రభుత్వం డివిజనల్ బెంచ్ సీనియర్ న్యాయమూర్తులు ముందు జరిగినటువంటి వాదోపవాదనులలో డివిజన్ బెంజ్ న్యాయమూర్తి పక్కగా నిర్ధారించిన ఉత్తర్వులను ఏ కోణంలో తప్పు పట్టిందో ఎందుకు వెల్లడించలేకపోతున్నారన్నారు.దానికి తోడు డివిజనల్ బెంచ్ మధ్యంతరంగా ఫలితాలను విడుదల చేసుకోమని ఆజ్ఞాపించడం పూర్తిగా ప్రశ్నార్థకంగా మారడంతో ప్రభుత్వం డివిజనల్ బెంచ్ ను ఇన్ఫ్లెన్స్ చేసైనా ఉండాలి కాకపోతే గ్రూప్ వన్ పరీక్ష విధానాల మీద డివిజనల్ బెంచ్ న్యాయమూర్తులకు అవగాహనైన లేకుండా ఉండాలి అనే కోణంలో ఆశావాహ అభ్యర్థులు క్షేత్రస్థాయి అనుమానాలను వ్యక్తపరుస్తున్నారన్నారు.అందులో భాగంగానే కిందికోర్ట్ లో తప్పని తేల్చిన కేసు పైద తుది తీర్పు రాకముందే ఫలితాలను విడుదల చేయమని మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు.కోట్లమంది డివిజనల్ బెంచ్ జడ్జీల నిబద్ధత మీద అనుమానాస్పదాలను వ్యక్తం చేస్తున్నారన్నారు.70 శాతం అభ్యర్థులు ఊహకందని ఫలితాలను విడుదల చేశారని వాళ్లతో పాటు రాష్ట్రం మొత్తం అనుమానాలు వ్యక్త పరచగా సింగిల్ బెంచ్ తుది తీర్పు విడుదలయ్యాక డివిజనల్ బెంచ్ కోర్టులో వాదోపవాదనలు జరుగుతుండగా కొత్తగా మరో ముగ్గురు కోరం సభ్యులను నియమించి పాతగా విడుదల చేసిన ఫలితాల్లో కోరం లోపాన్ని వేలెత్తి చూపించారన్నారు.ఇదిలా ఉండగా గ్రూప్ వన్ కోటాలో ఈడబ్ల్యూఎస్ కోట మధ్యంతరంగా దొడ్డి దారిన వచ్చి చేరిందని దాన్ని సవరించుకోవడం కోసం ఎస్సీ రిజర్వేషన్ అమలు జరుగుతుండగా బీసీల 42 శాతం రిజర్వేషన్ జరుగుతుండగా మైనారిటీ ఏడు శాతం ఎస్టి 10 శాతం రిజర్వేషన్లను అమలుపరచాల్సి వస్తే అనుకున్న లక్ష్యాలను చేరుకోలేమని గ్రహించిన టీజీపీఎస్సీ చైర్మన్ బుర్ర వెంకటేశం మధ్యస్థంగా ఫలితాలు విడుదల చేసి ఘోరమైన తప్పిదాన్ని చేశారన్నారు.అప్పటికే కోరం లోపం ఆపై ఫలితాలలో ఉద్రిక్తతలు నెలకొల్పబడగా తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులంతా బోరున విలపిస్తూ న్యాయస్థానాలను ఆశ్రయించాలన్నారు.టీజీపీఎస్సీ నిర్వహించిన పరీక్ష విధానం జవాబు పత్రాల వ్యాల్యూయేషన్ ప్రశ్నపత్రాలు సిద్ధపరచిన అర్హుల జాబితా,అన్ని పేపర్లకు సంబంధించిన ప్రశ్నలకు జవాబు పత్రాల "కీ" తయారుచేసిన అధికారుల జాబితా.అభ్యర్థుల జవాబు పత్రాలను దిద్దిన ఆయా విశ్వవిద్యాలయాల అధ్యాపకులు, పదవి విరమణ పొందిన అధ్యాపకులు, అర్హత లేని ఆచార్యుల జాబితాలను గోప్యంగా ఉంచుతూ నిరుద్యోగులను గ్రూప్ వన్ ఆశావాహ అభ్యర్థులను ఒక్కసారిగా మనోవేదనకు గురి చేసిన టీజీపీఎస్సీ చైర్మన్ నేటి వరకు వాటన్నిటిని రహస్యంగా దాస్తుండడంలో అర్థమేంటన్నారు.ఫలితాలు విడుదలయ్యాక అన్ని ఆధారాలను వెబ్సైట్లో పొందుపరిచి నిరుద్యోగుల అనుమానాలకు గ్రూప్ వన్ ఆశావా అభ్యర్థుల అనుమానాలకు దీటైన సమాధానం చెప్పే విధంగా ఇటు ప్రభుత్వం గానీ అటు డీజీపీఎస్సీ శాఖ అధికారులు గానీ వాళ్ల వాళ్ల నిజాయితీని నివృత్తి పరచుకోవాల్సిన సమయంలో తుది ఉత్తర్వులు వెలువడక ముందే సింగిల్ బెంచ్ లో రద్దు చేయబడిన ఫలితాలను పైకోర్టు పేరు చెప్పి పెత్తనం చేయడం ఫలితాలు విడుదల చేయడంతో ఒక్కసారిగా వాళ్ల నిబద్ధతను,నిజాయితీని నివృత్తి పరచకుండా ప్రభుత్వం గెలిచిందని ప్రచారం చేస్తుండడం ఎంతవరకు నిజాయితో ఎంతవరకు అబద్ధమో ప్రభుత్వమే తేల్చుకోవాలన్నారు.ఏదో దాస్తున్నారు తప్పిదాలకు పాల్పడుతున్నారు అనే నిందలు ఎందుకు మోస్తున్నారో నేటికీ అర్థం కావడం లేదన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంబంధించిన రిజర్వేషన్లలో 562 ఉద్యోగాలలో సుమారుగా 76 శాతం హక్కులు కలిగిన బహుజనులకు లబ్ధి చేకూర్చబడిన ఫలితాల ఉద్యోగాల సంఖ్య ఎంతో.... వాళ్ళ శాతం ఎంతో.... ప్రభుత్వమే బయట పెట్టాలన్నారు.ఉన్నపాటుగా అధికారా ధిపత్యంతో ప్రభుత్వం విజయం సాధించిందని ప్రచారం చేస్తున్నారు తప్ప నిరుద్యోగుల అనుమానాలకు సమాధానాలు చెప్పలేకపోతున్నారన్నారు.ఏం చేసైనా పంతం నెగ్గించుకోవాలనుకునే విధానాలను గమనిస్తుంటే దొడ్డిదారి ఫలితాలను దర్జాగా కొనసాగిస్తున్నాం అన్నట్లుగా అంత ఆగమేఘాల మీద గాబర పడాల్సిన అవసరమేం వచ్చిందో నాలుగు కోట్ల మంది ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.నిరుద్యోగుల జీవితాలలో ఒకవైపు ఉద్యోగాలు సాధించుకోవాలనే వేటలు ఉరికొయ్యల వుచ్చులా బిగించబడుతుండగా అసాధ్య పోరాటాలతో అలసిపోతున్న నిరుద్యోగుల ఉద్యమాలు నీరు గారిపోతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు గ్రూప్ వన్ ఆశావాహక అభ్యర్థుల మనోభావాలు పూర్తిస్థాయిలో దెబ్బతింటున్నాయన్నారు.ప్రభుత్వాలను ప్రశ్నిస్తుండడం నచ్చకపోతే వదిలేయాలి గాని గ్రూప్ వన్ స్థాయికి అర్హులైన మేధావులను బూచిగా చిత్రీకరించడం ఎంతైనా సబబు కాదన్నారు.గతంలో జరిగిన తప్పిదాలకు నేడు కొనసాగుతున్న తప్పిదాలకు మధ్య బలపరచబడింది విజయం సాధిస్తున్నది అధికార దాహమేనన్నారు.న్యాయస్థానాల తీర్పులతో ఉద్యోగాల ఫలితాలను విడుదల చేస్తే ప్రభుత్వంపై మచ్చ పోయినట్లే అనుకోవడం భ్రమలాంటిదన్నారు.అభ్యర్థుల అనుమానాలను పూర్తిగా నివృత్తి పరిచి ప్రభుత్వం నిజాయితీ కనపరిస్తే తప్ప 562 ఉన్నత స్థాయి ఉద్యోగుల భవితత్వం ఎప్పటికైనా ప్రశ్నార్థకంగానే మారిపోనున్నారు.

# అల్పపీడన ప్రభావంతో మళ్లీ వర్షాలు


**రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు**
**హైదరాబాద్ వాతావరణకేంద్రం హెచ్చరిక**
**ములుగు జిల్లాలో ఎడతెరిపి లేకుండా వాన**

**హైదరాబాద్,సెప్టెంబర్25(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈశాన్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని.. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటున సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల వరకు విస్తరించిందని ఉందని పేర్కొంది. రాగల 24గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా వాయువ్య బంగాళాఖాతం వైపు కదిలే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు-మధ్య దానికి ఆనుకొని ఉన్న ఉత్తర బంగాళాఖాతం మీదుగా మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. 26వ తేదీ వరకు పశ్చిమ-మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది.27వ తేదీ నాటికి తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది. ఏపీ, తెలంగాణ మీదుగా సముద్రమట్టానికి ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది. శుక్రవారం నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నారాయణపేట, నారాయణపేట జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, శని-ఆదివారాల్లోనూ పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇదిలావుంటే ములుగు జిల్లాల్లో వర్షం దంచి కొట్టింది. గురువారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వాన పడుతున్నది. జిల్లాలోని వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరు నాగారం, తాడ్వాయి, ములుగు, గోవిందరావుపేట, మల్లంపల్లి మండలాల్లో ఆగకుండా వాన కురిసింది. దీంతో వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నారు. లోతట్టు- ప్రాంతాలు జలమయ మయ్యాయి. పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వానలు పడుతాయని తెలిపింది. 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుందని పేర్కొంది. శుక్రవారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఇక శనివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు- తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

# నళిని మేడం ఆరోగ్యం ఆందోళనకరం

**ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి**
**టియూపిఎస్ సామన్వయ కర్త చిలువేరు రమేష్**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నళిని ఆరోగ్య పరిస్థితి ప్రమాద స్థితిలో ఉందని, ఆమె ప్రాణాలను కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని టియూపిఎస్ సామన్వయ కర్త చిలువేరు రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ %-% "నళిని తన డీఎస్పీ పదవిని తృణప్రాయంగా వదిలి తెలంగాణ ఉద్యమంలో నిస్వార్థంగా పోరాడారు. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా ఎటువంటి పదవి స్వీకరించకుండా ఉద్యమ బాటలోనే కొనసాగారు. నేను కూడా రైల్వేలో ఒక ముఖ్య అధికారి పదవిని వదిలి ఉద్యమ ప్రారంభ దశలోనే తెలంగాణ కోసం ఉద్యోగానికి రాజీనామా చేసి సమర రంగంలోకి దిగాను. నళిని మేడమ్ లా ఎందరో ఉద్యోగ బంధాలనుండి బయటకు వచ్చి ఉద్యమంలో ఉధృతంగా పనిచేశారు. ప్రస్తుతం నళిని ఆరోగ్యం అత్యంత ఆందోళనకరంగా ఉంది. యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం తక్షణమే కదిలి ఆమెకు అతి ఉత్తమ వైద్యం అందించాలి. కలెక్టర్‌ను పంపించి కేవలం చేతులు దులుపుకుంటే సరిపోదు. ఆమెను కాపాడకపోతే ప్రభుత్వమే బాధ్యత వహించాలి అని టియూపిఎస్ సామన్వయ కర్త చిలువేరు రమేష్ హెచ్చరించారు.

# అల్వాల్ నుంచి యాదగిరిగుట్ట

**పరిచయం లేని యువకులు**
**ప్రేమ పేరుతో నయవంచన**
**ముగ్గు బాలికలపై అత్యాచారం**
**చివరకు ఫోక్సో కింద జైలుకు**

**హైదరాబాద్,సెప్టెంబర్25(జై భీమ్ న్యూస్):**

అసలు పరిచయమే లేని ముగ్గురు బాలికలను ప్రేమిస్తున్నామని మాయమాటలు చెప్పి.. వారిపై అత్యాచారానికి పాల్పడ్డారు ముగ్గురు యువకులు. బాలికలను హైదరాబాద్ నగరం నుంచి యాదగిరి గుట్టకు తీసుకెళ్లి అక్కడ ఓ లాడ్జిలో అత్యాచారం చేశారు. హైదరాబాద్ అల్వాల్ చెందిన ముగ్గురు బాలికలను విహార యాత్ర పేరుతో యాదగిరిగుట్టకు తీసుకెళ్లి వాళ్లపై ముగ్గురు యువకులు అత్యాచారం చేశారు. ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... 20న పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఉన్నాయని తల్లిదండ్రులకు తొమ్మిదో తరగతి చదువుతున్న ముగ్గురు బాలికలు చెప్పి బయటకు వెళ్లారు. తార్నాకకు చెందిన గండికోట మధు(19) జిహెచ్‌ఎంసిలో ఒప్పంద కార్మికుడుగా పని చేస్తున్నాడు. ముగ్గురు బాలికలతో మధుకు పరిచయం ఉండడంతో మాయమాటలు చెప్పి హోటల్‌కు తీసుకెళ్లి తన స్నేహితుడు అరవింద్(22), ఈసం నీరజ్(21)లను పరిచయం చేసిన అందరూ కలిసి భోజనం చేశారు. విహారయాత్రకు యాదగిరిగుట్టకు వెళ్దామని వారిని తీసుకెళ్లారు. అక్కడి వెళ్లిన తరువాత మూడు వేర్వేరు రూమ్‌లు బుక్ చేసి వారిపై అత్యాచారం చేశారు. అనంతరం తార్నాకలో వారిని వదిలిపెట్టి వెళ్లిపోయారు. తమపై అత్యాచారం జరిగిన విషయం బాలికలు తల్లిదండ్రులకు చెప్పడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేశారు. పోలీసులు పోక్సో యాక్టు కింద కేసు నమోదు చేసి ముగ్గురితో పాటు రూమ్ అద్దెకు ఇచ్చిన సోమేశ్‌ను కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇక మరికొన్ని వివరాల ప్రకారం... అల్వాల్ ప్రాంతానికి చెందిన ముగ్గురు బాలికలు బతుకమ్మ ఆడటానికని తమ నివాసాల్లోంచి బయల్దేరారు. 9వ తరగతి చదువుతున్న ఈ ముగ్గురు బాలికలు కూడా ఉస్మానియా యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లోకి వచ్చారు. అక్కడున్న ఓ యువకుడు వారిపై కన్నేశాడు. వారి దగ్గరికి వెళ్లి మాట కలిపాడు. తియ్యని మాటలు మాట్లాడుతూ.. ప్రేమిస్తున్నట్లు- చెప్పాడు. ఆ లోపు మరో ఇద్దరు స్నేహితులను పిలిపించాడు. మాటల్లో పెట్టి ముగ్గురి బాలికలను యాదగిరి గుట్టకు తీసుకెళ్లారు. అక్కడ ఓ లాడ్జిలోకి తీసుకెళ్లి మైనర్లపై యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. తిరిగి వారిని హైదరాబాద్ నగరంలో వదిలిపెట్టారు. ఇంటికి చేరుకున్న బాలికలను ఎక్కడికెళ్లారని వారి తల్లిదండ్రులు నిలదీయడంతో జరిగిన ఘోరాన్ని చెప్పారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు బాలికలకు కౌన్సిలింగ్ చేసి, అత్యాచారం జరిగినట్టు- పోలీసులు నిర్ధారించారు. అఘాయిత్యానికి పాల్పడిన నిందితులను అదుపులోకి తీసుకుని, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితులను జీహెచ్‌ఎంసీ కాంట్రాక్ట్ ఉద్యోగి మధు(19), షాపింగ్ మాల్లో పనిచేసే వంశీ(22), పెట్రోల్ బంకులో పనిచేసే నీరజ్(21) గా పోలీసులు గుర్తించారు.

# ఆగివున్న డిసిఎంను ఢీకొన్న బైక్

**భర్త మృతి..భార్మకు గాయాలు**

**జోగులాంబగద్వాల,సెప్టెంబర్25(జై భీమ్ న్యూస్):**

జోగులాంబ గద్వాల్ జిల్లా ఉండవెల్లి మండలం పుల్లూరు టోల్ ప్లాజా దగ్గర గురువారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న డిసిఎంను బైక్ ఢీకొట్టడంతో బైక్‌పై వెళతున్న భర్త మృతి చెందగా భార్య తీవ్రంగా గాయపడింది. మస్తాన్ అనే వ్యక్తి భార్యతో హైదరాబాద్ నుంచి కడపకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మస్తాన్ ఘటనా స్థలంలోనే మృతి చెందగా భార్య తీవ్రంగా గాయపడింది. ఆమెను స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి నిద్రమత్తు కారణమని పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అసెంబ్లీలో బాలకృష్ణ సంచలన వ్యాఖ్యలు

**ఆ సకో గాడిని అంటూ...మాజీ సిఎంపై నోటిదురుసు**

**అమరావతి,సెప్టెంబర్25(జై భీమ్ న్యూస్):**

గత ప్రభుత్వ హయాంలో జగన్‌ను సినీ ప్రముఖులు కలిసిన అంశంపై ఏపీ అంసెబ్లీలో మాటల యుద్ధం జరిగింది. కామినేని శ్రీనివాస్ బాలయ్యల మధ్య మాటల యుద్ధం చోటు-చేసుకుంది. లా అండ్ ఆర్డర్‌పై మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ.. అపట్లో జగన్ ఇంటికి కొంత మంది సినీ ప్రముఖులు వచ్చారు. అప్పుడు జగన్ అపాయింట్‌మెంట్ ఇవ్వట్లేదని.. సినీ ఆటోగ్రఫీ మంత్రిగా ఉన్న పేర్ని నాని కలిసి చెప్పారు. నేను ఇంత మందిని తీసుకొస్తే ఆయన ఎందుకు రావడం లేదని చిరంజీవి చాలా గట్టిగా అడిగిన తరువాత జగన్ అపాయింట్‌మెంట్ ఇచ్చారని కామినేని చెప్పారు. అంటే చిరంజీవి హాల్‌లో కూర్చుని గట్టిగా మాట్లాడిన తరువాత జగన్ పై నుంచి కిందకు వచ్చి.. వాళ్లకు అపాయింట్‌మెంట్ ఇచ్చి వాళ్లతో మాట్లాడి.. వెనక్కి పంపించారని ఆయన ప్రస్తావించారు. ఇంతలో కామినేని శ్రీనివాస్ వ్యాఖ్యలను బాలకృష్ణ ఖండించారు. ఆయన అన్ని అసత్యాలు చెబుతున్నారని బాలకృష్ణ అన్నారు. చిరంజీవి గట్టిగా మాట్లాడటం వల్లే జగన్ అపాయింట్‌మెంట్ ఇచ్చారన్నది పచ్చి అబద్ధమన్నారు. సైకోని ఇండస్ట్రీ నుంచి కొందరు కలవడానికి వెళ్లినప్పుడు చిరంజీవి గట్టిగా అడిగితేనే జగన్ వచ్చారు అనడం అబద్ధం. గట్టిగా ఎవ్వరూ అడగలేదు. సినిమా ఇండస్ట్రీ మినిస్టర్‌ను కలవమన్నారు. చిరంజీవి గట్టిగా అడగడం వల్లే జగన్ వచ్చాడట.. అలా ఎవ్వరూ అడగలేదని బాలకృష్ణ స్పష్టం చేశారు. జగన్ హయాంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగితే గట్టిగా ఎవ్వరూ అడగలేదన్నారు. జగన్ ప్రభుత్వంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగిందంటూ సభలో ఎమ్మెల్యే కామినేని చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి బాలకృష్ణ ఆవేశంగా ప్రసంగించారు. ఆ రోజు సినీ ప్రముఖులను జగన్ కలిసేందుకు ఇష్టపడకపోతే.. చిరంజీవి గట్టిగా ఆడిగాక జగన్ సినీ ప్రముఖులను కలిశారన్న కామినేని వ్యాఖ్యలతో బాలయ్య ఏకీభవించలేదు.కామినేని మాటలకు అభ్యంతరం వ్యక్తం చేసిన బాలకృష్ణ.. ఆ రోజు గట్టిగా అడిగిన వారెవ్వరూ లేరని సభకు స్పష్టం చేశారు. ఆ సైకోని కలిసేందుకు తనకు ఆహ్వానం వచ్చినా వెళ్లలేదన్న విషయాన్ని బాలకృష్ణ గుర్తు చేశారు. చిరంజీవిని అవమానించారని అనడం వరకూ వాస్తవమే అని చెప్పిన బాలకృష్ణ.. కూటమి ప్రభుత్వంలోనూ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తయారు చేసిన లిస్ట్ లో తనది 9వ పేరుగా ముద్రించారన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న నిందితులపై ప్రత్యేక బృందాల ఏర్పాటుకు సూచన




వరంగల్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

చోరీలకు పాల్పడిన నిందితులను పట్టుకుని, వారి వద్ద నుండి చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం ద్వారానే ప్రజల్లో పోలీసులపై నమ్మకం, గౌరవం పెరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ సమావేశ ప్రాంగణంలో గురువారం జరిగిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఆయన ప్రసంగించారు. కమిషనరేట్ పరిధిలోని అన్ని అధికారులూ ఈ సమీక్షకు హాజరయ్యారు. కమిషనర్ మాట్లాడుతూ.. పెండింగులో ఉన్న కేసులను సమీక్షించి త్వరితగతిన పరిష్కరించాల న్నారు. చోరీ నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. నిందితులు దేశంలో ఎక్కడ ఉన్నా గుర్తించి అరెస్టు చేసేలా ప్రణాళిక రూపొందించు కోవాలని సూచించారు. స్టేషన్ అధికారులు కేసుల దర్యాప్తులో అలసత్వం ప్రదర్శించరాదని హెచ్చరిం చారు. నిందితులకు కచ్చితంగా శిక్ష పడేలా పటిష్ట ఆధారాలతో దర్యాప్తు చేయాలని ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని, వాటి వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్ కేసులను లా అండ్ ఆర్డర్ పోలీసులు కూడా నమోదు చేయాలని చెప్పారు. స్టేషన్ సిబ్బంది విధులను రోటేషన్ పద్ధతిలో అమలు చేయాలని, స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు వారంలో ఒక రోజు శ్రమదానం చేయాలని సూచించారు. ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్‌కుమార్, వరంగల్%-%జనగాం ఏఎస్పీలు శుభం, చేతన్‌నితిన్, అదనపు డీసీపీలు రవి, ప్రభాకర్‌రావు, బాలస్వామి, సురేష్‌కుమార్, అలాగే ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌ఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

## ఈ నెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాలు

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

సెప్టెంబర్ 27 ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా హరిత కాకతీయలో పర్యాటక ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు జిల్లా పర్యాటక శాఖ అధికారి యం. శివాజి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఉత్సవాల్లో భాగంగా హరిత కాకతీయలో సాంస్కృతిక కార్యక్రమాల తో పాటుగా బతుకమ్మ థీమ్ ప్రదర్శన నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉత్సవాలను పురస్కరించుకొని విద్యాశాఖ సహకారంతో హనుమకొండ జిల్లా పరిధిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పర్యాటక రంగం మీద వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఇందులో విజేతలకు హరిత కాకతీయలో నిర్వహించే ఉత్సవాల్లో విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందిస్తామని యం.శివాజి తెలిపారు.

## నిజాయితీగా పని చేయాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**జై భీమ్ న్యూస్ వరంగల్**

ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్గా నిన్నటి రోజు పదవి బాధ్యతలు చేపట్టిన కే.శ్రీధర్ రావు గురువారం సి.పి క్యాంప్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ను మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సి.పి మాట్లాడుతూ ప్రజలకు పోలీసులపై ఉన్న నమ్మకాన్ని తగ్గట్లుగా పని చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని నూతన ఇన్స్పెక్టర్ కు తెలియజేశారు.

## భద్రకాళి అమ్మవారు మహాలక్ష్మి అలంకారంతో భక్తులకు దర్శనం

**వరంగల్ జై భీమ్ న్యూస్**



శ్రీ భద్రకాళి దేవస్థానంలో జరుగుతున్న దేవీశరన్నవరాత్ర మహోత్సవాలు గురువారం నాలుగవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం అనంతరం అర్చకులు అమ్మవారిని మహాలక్ష్మి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రులలో మహాలక్ష్మి రూప దర్శనం ఐశ్వర్యం ప్రసాదిస్తుందని ఆలయ అధికారులు తెలిపారు. గురువారం అమ్మవారిని కూష్మాండీ, గిరిజా క్రమాలలో పూజలు నిర్వహించారు. సాధకుడు పవిత్రమనస్సుతో పూజిస్తే, అమ్మవారు భక్తునికి సకల సౌభాగ్యాలను ప్రసాదిస్తారని పురోహితులు వివరించారు. గురువారం ఉదయం అమ్మవారిని సూర్యప్రభ వాహనంపై సావిత్రి మాతగా, సాయంత్రం హంస వాహనంపై బ్రాహ్మీమాతగా ఊరేగించారు. సూర్యప్రభ వాహన దర్శనం ధర్మశ్రద్ధను, హంస వాహన దర్శనం మేధాశక్తి, మంచి%-%చెడులపై విచక్షణను ప్రసాదిస్తుందని శాస్త్రవేత్తలు చెప్పారు. సాయంకాలం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో హరికథ, భక్తి సంగీతం, కర్నాటక సంగీతం, కూచిపూడి నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. గురువారం కార్యక్రమాలకు ఉభయ దాతలుగా నాగభూషణం%-%శ్రీదేవి దంపతులు, శ్రీకళ సారీస్ అండ్ ఫ్యాబ్రిక్స్ హనుమకొండ అధినేతలు పింగిలి పవన్ కుమార్ రెడ్డి%-%శ్రీలత దంపతులు వ్యవహరించారు. అలాగే ఆలయ తైలవర్ణాలంకరణ దాతలుగా కుందూరు వినయ్ నారాయణరెడ్డి దంపతులు పాల్గొన్నారు. వారికి అర్చకులు మహదాశీర్వచనం చేసి, శేష వస్త్రాలు, ప్రసాదములు అందజేశారు. ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలి వచ్చి అమ్మవారి దర్శనం పొందారు.

## అమ్మవారికి వేడుకగా కుంకుమార్చనలు

శరన్నవరాత్రి వేళ భారీతా తరలివచ్చిన మహిళలు

**విజయవాడ,సెప్టెంబర్25(జై భీమ్ న్యూస్) :**

హిరణ్యవర్ణాం హరిణీమ్ అంటూ అమ్మవారిని భక్తులు విశేషంగా అర్చిస్తున్నారు. దసరా నవరాత్రుల వేళ బెజవాడ దుర్గమ్మకు పద్మప్రియే, పద్మినీ పద్మ హస్తే, పద్మాలయే అంటూ పూజలు చేస్తున్నారు. దుర్గమ్మ అనుగ్రహం కోసం కుంకుమార్చనలు, లలితా సహస్రనామ పారాయణాలు చేస్తున్నారు. బెజవాడ కనకదుర్గమ్మకు పసుపు- కుంకుమలంటే ఎంతో ప్రీతికరం... అందుకే అమ్మవారి ఆరాధనలు, కుంకుమ పూజలకు ఎంతో విశిష్టత ఉంది... ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన దుర్గమ్మ సన్నిధిలో అనునిత్యం కుంకుమ పూజలు జరుగుతునే ఉంటాయి....దసరా ఉత్సవాల్లో మరింత విశేషంగా ఈ పూజలు ఏర్పాటు- చేశారు. ప్రతిరోజు బృందాలుగా సామూహిక కుంకుమార్చనలు నిర్వహిస్తున్నారు. మహామండపం ఆరో అంతస్తులో ఆలయ అర్చకస్వాములు ఉభయదాతలతో కుంకుమార్చనలు చేయించారు. భక్తులు విశేష సంఖ్యలో కుంకుమ పూజలకు తరలి రావడంతో దేవస్థాన అధికారులు పూజలకు ఏర్పాట్లు- చేశారు. అమ్మవారి ప్రీత్యర్థం భక్తులు కుంకుమ పూజలు భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. మహా మండపం ఆరో అంతస్తులో ఉభయ దాతలు పాల్గొని కుంకుమార్చన నిర్వహించారు. సౌభాగ్య ప్రధాయిని అయిన అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించడం వల్ల మహిళలు ఆజన్మాంతం సకల సౌఖ్యాలతో దీర్ఘ సుమంగళిగా వర్ధిల్లుతారని వేద పండితులు వివరించారు. పెద్దసంఖ్యలో ఉభయదాతలతో పాటు తమ భక్తప్రపత్తులు చాటుకున్నారు.. కుంకుమార్చనలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

## తెలంగాణా సంస్కృతి సంప్రదాయాలను కాపాడుదాం

కే.యూ వీ.సీ ప్రొఫెసర్ కె.ప్రతాప్ రెడ్డి



**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

కాకతీయ విశ్వవిద్యాలయంలో బతుకమ్మ పండుగను ఘనంగా ప్రారంభించారు. విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగినుల ఆధ్వర్యంలో పరిపాలన భవన ప్రాంగణంలో ఈ ఉత్సవాలు నిర్వహించబడ్డాయి. కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ వీ.సీ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం తో కలిసి కొబ్బరికాయ కొట్టి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీ.సీ మాట్లాడుతూ, "తెలంగాణ ఆడపడుచుల ప్రత్యేకతను ప్రతిబింబించే బతుకమ్మ పండుగను మనం గౌరవంగా జరుపుకోవాలి. ఇది ప్రకృతిని పూజించే, సాంప్రదాయాలను నిలుపుకునే పండుగ" అన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ చోళుల కాలం నుంచే ఉంది. ఇది చారిత్రక ప్రాధాన్యత కలిగిన పండుగ. ప్రతి పువ్వు ప్రత్యేకతను కలిగి ఉండి, దీని ద్వారా ప్రకృతి పట్ల మానవుల అనుబంధం తెలుస్తోంది" అన్నారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు డా. బి.రమ, డా. బి. సుకుమారి, కె.అనితా రెడ్డి, డా. చిర్రా రాజు పాల్గొన్నారు. అదేవిధంగా పలువురు బోధనా,బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యానికి ప్రత్యేక వైద్య శిబిరాలు ప్రారంభం

**హనుమకొండ జిల్లా (కమలాపూర్) జై భీమ్ న్యూస్**

కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "స్వస్థ నారి %-% సశక్త్ పరివార్ అభియాన్" లో భాగంగా మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అజిత్ మహమ్మద్ 42 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రతిరోజూ ఈ శిబిరాలు కొనసాగుతాయని తెలిపారు. మహిళలు, యువతులు, వృద్ధులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 2 వరకు ప్రతిరోజూ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ చేయడం జరుగుతుందని కమలాపూర్ మండల ప్రజలకు సదావకాశం అని, మహిళల ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ ప్రభుత్వ వైద్య శాఖ చేపట్టిన ఈ శిబిరాలకు స్థానిక మహిళలు సానుకూలంగా స్పందిస్తున్నారు అని తెలిపారు.



## ఈ నెల 28న బి.ఆర్.ఎస్ బతుకమ్మ వేడుకలు

ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**




తెలంగాణ సంస్కృతీ సంప్రదాయానికి ప్రతీకైన బతుకమ్మ వేడుకలను బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాలసముద్రంలోని హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఈ నెల 28న నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. బీ.ఆర్.ఎస్ పార్టీ మహిళలతో ఆయన గురువారం రోజున బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ..బతుకమ్మ పండుగ తెలంగాణ ఆస్తిత్వానికి చిహ్నం అని అన్నారు. బతుకమ్మ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 28న నిర్వహించినట్లు తెలిపారు. బీ.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ఆడపడుచులు ఎంతో గౌరవ మర్యాదలతో బతుకమ్మ పండుగ నిర్వహించుకునే వారని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ ఆడపడుచులకు బతుకమ్మ కానుకలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని అన్నారు. బీ.ఆర్.ఎస్ హయాంలో తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మ కానుకలు, ముస్లింలకు రంజాన్ బక్రీద్ కానుకలు, క్రిస్టియన్లకు క్రిస్మస్ సందర్భంగా కానుకలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని విమర్శించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న గులాబీ శ్రేణులు మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మలతో తరలిరావాలని కోరారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించే బతుకమ్మ వేడుకలకు విశిష్ట అతిథులుగా మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ , శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి, ప్రభుత్వ మాజీ విప్ గొంగడి సునీత , మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తుల ఉమా, హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇమ్మడి లోహిత రాజు, ముఖ్య మహిళా నాయకురాల్లు డా.హరిరామదేవి, జ్యోతి యాదవ్, డివిజన్ల మహిళా విభాగం అధ్యక్షులు విజయ, లత, సరస్వతి, మణి, హైమావతి, పూర్ణిమ, శ్వేత, అంజలీదేవి, శ్రీలత, విజయలక్ష్మి, అరుంధతి, స్నేహలత, రమ, పావని, విజయ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కే.యూ లో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి సూచనల మేరకు "వీరనారి చాకలి ఐలమ్మ జయంతి" ని సెప్టెంబర్ 26వ తేదీ ఉదయం 10:00 గంటలకు కాకతీయ విశ్వవిద్యాలయ ఆడిటోరియం ప్రాంగణంలోని బి.సి. సెల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి, అతిథి గా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం హాజరుకానున్నారు. ఈ సందర్భంగా బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరుతూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం ఒక సర్క్యులర్ విడుదల చేశారు. అదే విధంగా ఈ కార్యక్రమం గురించి బి.సి. సెల్ సంచాలకులు డాక్టర్ బి. సతీష్ ఒక ప్రకటన విడుదల చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
సామాన్యుడి ఆయుధంగా

# వరల్డ్ ఫార్మసిస్ట్ డే శుభాకాంక్షలు



డీన్. ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ ఆచార్య గాదే సమ్మయ్య




**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

ప్రతి హెల్త్ కేర్ విజయానికి ఫార్మసిస్టు ఔషధ వినియోగం నిర్వహణ, నిల్వలో నైపుణ్యం సరైన మోతాదు, సరైన విధానం,సరైన నిల్వ జీవన రక్షణకు ఫార్మసిస్ట్ వంతు బాధ్యత-.డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ ఆచార్య గాదే సమ్మయ్య కాకతీ యయూనివర్సిటీ. ఈ రోజు సెప్టెంబర్ 25 మనం వరల్డ్ ఫార్మసిస్ట్ డేని జరుపుకుంటున్నాం. మన ఆరోగ్యాన్ని నిశ్శబ్దంగా కాపాడే నిజమైన వీరులు ఫార్మసిస్టులు. ఫార్మసిస్ట్ అనేది కేవలం మందులు ఇచ్చే వ్యక్తి కాదు ఆయన/ఆమె ఒక మార్గదర్శి, ఒక సలహాదారు, ప్రాణాలను కాపాడేవారు. వారు ప్రతి మందు సురక్షితంగా, సరైన విధంగా, సరైన రోగికి చేరేలా చూసుకుంటారు. డాక్టర్, రోగి మధ్య వారధిలా నిలిచి, రోగి చికిత్సను అర్థం చేసుకునేలా సహాయం చేస్తారు. అందుకే "సురక్షితమైన మందు సురక్షితమైన జీవితం" అనే సందేశాన్ని మనకు అందిస్తున్నారు. ఫార్మసిస్ట్లు కేవలం మందులు ఇవ్వడం కాదు, సరైన వినియోగం నేర్పిస్తారు. డాక్టర్, రోగి మధ్య వారధిగా వ్యవహరిస్తారు. సురక్షితమైన మందులు అందించడం ద్వారా ప్రాణాలను కాపాడుతారు. ప్రతి మందు యొక్క సరైన మోతాదు, సమయం గురించి స్పష్టత ఇస్తారు. మందుల దుష్ప్రభావాలు నివారించడంలో సహాయపడతారు. ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందిస్తారు. అత్యవసర పరిస్థితుల్లో సరైన చికిత్సకు మార్గం చూపుతారు. వైద్య రంగంలో మౌనవీరులుగా నిలుస్తారు. ఫార్మసిస్ట్ లేకుండా ఆరోగ్య వ్యవస్థ అసంపూర్ణం. "సరైన మందు సురక్షిత జీవితం" అనే లక్ష్యంతో ఎల్లప్పుడూ మనతో ఉంటారు. మనం ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం జరుపుకుంటున్నాము. "థింక్ హెల్త్ , థింక్ ఫార్మసిస్టు" అనే భావనతో, ఔషధ వినియోగం, నిర్వహణ,నిల్వలో ఫార్మసిస్టులు పోషిస్తున్న కీలక పాత్రను మనం గర్వంగా గుర్తించవలసిన రోజు ఇది. ప్రతి సరైన మోతాదు, సరైన విధానం, సరైన నిల్వ జీవన రక్షణకు నిదర్శనం. ఫార్మసిస్టుల సేవకు మనందరం కృతజ్ఞతలు తెలుపుదాం. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఈ దినోత్సవ కేవలం ఫార్మసీ వృత్తిని గౌరవించడమే కాకుండా ప్రజారోగ్య రక్షణలో ఫార్మసిస్టులు పోషిస్తున్న అమూల్యమైన పాత్రను గుర్తించే గొప్ప అవకాశం. ఫార్మసిస్టులు కేవలం ఔషధాలను అందించే వ్యక్తులు మాత్రమే కాదు, వారు కొత్త మందులు కనుగొనే పద్ధతిని మరియు తయారు చేసే విధానం మీద మంచి పట్టుదలను కలిగి ఉంటారు అదేవిధంగా రోగులకు సరైన ఔషధం, సరైన మోతాదు, సరైన సమయం మరియు సరైన విధానంలో అందించడం ద్వారా జీవన రక్షణకు ఆదర్శంగా నిలుస్తారు. ఇలాంటి సేవ ద్వారా ప్రతి రోగి తన ఆరోగ్యాన్ని సక్రమంగా, సురక్షితంగా పరిరక్షించుకోవచ్చు. ఔషధ నిర్వహణలో ఫార్మసిస్టుల బాధ్యత ఎంతో విస్తృతం. రోగులకు మందుల పరిమాణం, వాడే సమయం,ఆహార సంబంధిత మార్గదర్శకాలు, దుష్ప్రభవాల వివరాలు వంటి సమాచారాన్ని అందించడం, మందుల సమర్థతను పెంచి, దుష్ప్రభావాలను తగ్గిస్తుంది. ఇది రోగి ఆరోగ్యానికి కీలకమైనది మరియు ఔషధాల నిల్వ కూడా ఆరోగ్య రక్షణలో ఒక ముఖ్యమైన అంశం. ఉష్ణోగ్రత, తేమ నియంత్రణ సరిగా మూత వేయడం వంటి నియమాలు పాటించకపోతే ఔషధం తన ప్రభావాన్ని కోల్పోవచ్చు లేదా రోగికి హానికరంగా మారవచ్చు. అందుకే ఫార్మసిస్ట్ యొక్క మార్గదర్శనం అవసరం. ప్రతి పేషెంట్ తన ఆరోగ్యం కోసం ఫార్మసిస్టు సలహాను తప్పక తీసుకోవాలి. ఇది ఔషధ విక్రయమే కాకుండా, సమగ్ర ఆరోగ్య పరిరక్షణకు ఒక సువిదానం. ఫార్మసిస్టులు మన సమాజంలో విశ్వసనీయ ఆరోగ్య రక్షకులుగా నిలుస్తూ ప్రతి వ్యక్తికి ఆరోగ్యానికి అవసరమైన సరైన మార్గదర్శకాన్ని అందిస్తున్నారు. ఈ ప్రత్యేక దినోత్సవం సందర్భంగా మనం ఫార్మసీ విద్యను మరింత అభివృద్ధి చేయాలని, ఔషధ వినియోగంపై సామాజిక అవగాహన పెంపొందించాలని మరియు ఆరోగ్య రక్షణలో ఫార్మసిస్టుల పాత్రను బలపరచాలని సంకల్పించుకోవాలి. ఫార్మసీ పూర్తి చేసిన ప్రతి విద్యార్థిని విద్యార్థులకు కొత్త మందులు కనుకొనే పద్ధతి, తయారు చేసే విధానంపై మంచి పట్టుదల కలిగి ఉంటారు. ఆరోగ్య సమస్య తలెత్తినప్పుడు మొట్టమొదట ఫార్మసిస్ట్ ని సంప్రదిస్తారు ఫార్మసిస్ట్ కి ఉన్న పరిజ్ఞానం ద్వారా ఓటిసి డ్రగ్స్ డిస్పెన్స్ చేస్తారు కాబట్టి ఫార్మసిస్ట్ కంటికి కనబడని డాక్టర్ అని మరియు ప్రైమరీ డాక్టర్ అని కూడా అభివర్ణించవచ్చు, మనకు ఆరోగ్య సమస్య తలెత్తినప్పుడు సొంతంగా మందులు వినియోగించకూడదని వైద్యుని సంప్రదించి మందులు వాడవలనని ఫార్మసిస్ట్ యొక్క సలహాలు సూచనలు తప్పకుండా ప్రతి ఒక్కరూ పాటించి సంపూర్ణ గా ఆరోగ్యంను రక్షించుకోవాలని, సెల్ఫ్ మెడికేషన్ ఎట్టి పరిస్థితుల్లో తీసుకోవద్దని, ప్రతి ఫార్మసిస్ట్ సలహాలు సూచనలు ఇస్తూ ప్రజలను చైతన్యవంతం చేయాలని మరియు ఫార్మసిస్ట్ మాత్రమే ఫార్మసీ స్టోర్ నడపవలెనని ఎంతో కష్టపడి సంపాదించిన ఫార్మసీ సర్టిఫికెట్ కిరాయికి ఇవ్వవద్దని ప్రాణాన్ని రక్షించవలసిన ఫార్మసిస్టు ప్రాణానికి హాని కలిగించే విధానంగా మీ అమూల్యమైన సర్టిఫికెట్ కిరాయికి ఇచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని ఈ వరల్డ్ ఫార్మసిస్టు డే సందర్భంగా తెలిపారు. ఫార్మసిస్ట్ యొక్క పాత్ర ఆరోగ్య పరిరక్షణలో కీలకమైనదని పాశ్చాత్యదేశాలలో ఫార్మసిస్ట్ మరియు డాక్టర్ ఇద్దరు కలిసి ఆరోగ్య పరిరక్షణలో ముఖ్యపాత్ర వహిస్తారని ఆచార్య గాద సమ్మయ్య డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ కాకతీయ యూనివర్సిటీ వరల్డ్ ఫార్మసిస్ట్ డే సందర్భంగా తెలిపారు. అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు





**డీ.సీ.సీ.బీ ప్రధాన కార్యాలయంలో మహిళా ఉద్యోగుల బతుకమ్మ సంబరాలు**

**బతుకమ్మ సంబరాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీ.జీ క్యాబ్, డీ.సీ.సీ.బీ చైర్మన్ రవీందర్ రావు**

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ఈరోజు మహిళ బ్యాంకు ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు, డీ.సీ.సీ.బీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పూలతో దేవుళ్ళను పూజించే ఈ దేశంలో,పూలనే దేవుళ్ళుగా భావించి తెలంగాణ ఆడపడుచులు నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ,తెలంగాణ ఆడపడుచులు ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమయిన రంగురంగుల పువ్వులతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకుంటారని,సంస్కృతి, సాంప్రదాయాలకు తెలంగాణ నిలయమైతే అందుకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగనీ,ప్రకృతిని ఆరాధిస్తూ,తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ.ఇదొక పూల పండుగ,ఎక్కడా లేని విధంగా ప్రకృతిని పూజించే పండుగ,దసరా నవ రాత్రుల వేళ తొమ్మిది రోజుల పాటు తెలంగాణ ఆడపడుచులు ఆడి పాడి గౌరీ దేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే, తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబురం బతుకమ్మ పండుగనీ అన్నారు..ఈ 9 రోజులు నిర్వహించే బతుకమ్మ వేడుకలు మహిళమణులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరుకుంటూ ముందస్తుగా విజయ దశమి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీ.ఈ.వో ఎం.డి వజీర్ సుల్తాన్, జి.ఎం.లు ఉషా శ్రీ, పద్మావతి, డి.జి.ఏం. అశోక్ ఏ.జీ.ఏం లు,గొట్టం స్రవంతి,గంప స్రవంతి, మధు, కృష్ణమోహన్,రాజు, బ్యాంకు ఉద్యోగస్తులు మహిళలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సెక్కితే బహుమతులు

**దసరాకు లక్కీడ్రా**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ప్రయాణికులకు ప్రత్యేక కానుక అందిస్తోంది. హైఎండ్ బస్సుల్లో ప్రయాణించే వారికి లక్కీ డ్రా నిర్వహించనున్నట్లు ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. ఈ లక్కీ డ్రాలో రీజియన్ వారీగా ముగ్గురు చొప్పున మొత్తం 33 మందిని విజేతలుగా ఎంపిక చేసి, రూ.5.50 లక్షల విలువ గల నగదు బహుమతులను అందజేయనున్నారు. ఒక్కో రీజియన్లో ప్రథమ బహుమతి రూ.25 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.10 వేలు ఉంటాయి. సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 6 వరకు టీఎస్ఆర్టీసీకి చెందిన సెమీ డీలక్స్, మెట్రో డీలక్స్, డీలక్స్, సూపర్ లగ్జరీ, లహారి నాన్ ఏసీ, అన్ని రకాల ఏసీ బస్సుల్లో ప్రయాణించే వారికి మాత్రమే ఈ లక్కీ డ్రాలో పాల్గొనే అర్హత ఉంటుంది. ప్రయాణం ముగిసిన తరువాత టికెట్పై పేరు, మొబైల్ నంబరు రాసి బస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన డ్రాప్బాక్స్లో వేయాలి. ముందస్తు రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు కూడా ఈ లక్కీ డ్రాలో పాల్గొనవచ్చు. డ్రాప్బాక్స్లను అక్టోబర్ 8న సంబంధిత ఆర్ఎం కార్యాలయాలకు చేర్చి, లక్కీ డ్రా నిర్వహించి విజేతలను ఎంపిక చేస్తారు. ఎంపికైన వారికి నగదు బహుమతులు అందజేసి ఘనంగా సన్మానిస్తారు. దసరా లక్కీ డ్రాలో ప్రయాణికులు విస్తృతంగా పాల్గొనాలని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ కోరారు. దసరా రద్దీని దృష్టిలో ఉంచుకొని ఇప్పటికే 7,754 ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని, అవసరాన్ని బట్టి మరిన్ని ప్రత్యేక సర్వీసులు కూడా నడుపుతామని తెలిపారు. లక్కీ డ్రాకు సంబంధించిన పూర్తి వివరాలకు 040-69440000, 040-23450033 నంబర్లను లేదా స్థానిక డిపో మేనేజర్లను సంప్రదించవచ్చని సూచించారు.

# పండగ వాతావరణంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**భీమదేవరపల్లి లో మార్పాటి సుధా అనే ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు గృహప్రవేశంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

పండగ వాతావరణంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికుల సమక్షంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు నిర్మించుకున్న నూతన గృహంలోనికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథి గా హాజరు కాగా గురువారం గృహప్రవేశం చేశారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం భీమదేవరపల్లి లో మార్పాటి సుధా అనే ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఇంటి ప్రారంభోత్సవం చేశారు. తమ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు సుధా అశోక్ రెడ్డి దంపతులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసిన లబ్ధిదారు మార్పాటి సుధా దంపతులకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ డి.ఈ రవీందర్, పంచాయతీ కార్యదర్శి రాజు, స్థానికులు,తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో అసిస్టెంట్ ఇంజినీర్ రమేశ్

**హన్మకొండ జై భీమ్ న్యూస్**



హనుమకొండ జిల్లాలోని ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ విభాగంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజినీర్ రమేశ్ నేడు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఉరితపాలో చిక్కుకున్నాడు. వివరాలలోకి వెళితే కొడకండ్ల మండలంలోని ఒక పాఠశాల భవన నిర్మాణ బిల్లుల మంజూరుకు సంబంధించి రమేశ్ రూ.18,000 లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. అందులో గతంలో రూ.10,000 స్వీకరించగా, మిగతా రూ.8,000 తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆయనను రంగే హస్తం పట్టుకున్నారు. ప్రస్తుతం రమేశ్ జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి (డిఈఓ) కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజినీర్గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనపై గతంలోనే లంచం తీసుకున్నట్లు బాధితులు ఏసీబీకి ఫిర్యాదు చేశారు. దీనిని ధృవీకరించిన ఏసీబీ అధికారులు ఈరోజు ఉచ్చుపన్నీ వేసి పట్టుకున్నారు. అసిస్టెంట్ ఇంజినీర్ రమేశ్ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు, అతని కార్యాలయంతో పాటు నివాసంలోనూ సోదాలు నిర్వహించారు. రమేశ్ అవినీతి పద్ధతిలో పొందిన ఆస్తులపై కూడా దర్యాప్తు కొనసాగుతుందని ఏసీబీ అధికారులు వెల్లడించారు.

# నూతన మద్యం పాలసీపై లాటరీ.. రిజర్వేషన్లు ఖరారు

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ప్రభుత్వ నూతన మద్యం పాలసీ (2025%-%2027)కు సంబంధించి లాటరీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం షాపుల రిజర్వేషన్లు ఖరారు చేశారు. ఇందులో %ాజ% జనాభాకు 14 షాపులు, %ూ% జనాభాకు 4 షాపులు, గౌడ్స్ జనాభాకు 34 షాపులు కేటాయించబడ్డాయి. అధికారుల ప్రకటన ప్రకారం, 2025 సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 18 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. దరఖాస్తులను కార్యాలయాలలో సమర్పించవచ్చు. డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీస్, రామగిరి, నల్లగొండ, ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్, నల్లగొండ ఆఫీస్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ కమీషనర్ కార్యాలయం, నాంపల్లి. రాబోయే అక్టోబర్ 23, 2025న జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో తుది డ్రా నిర్వహించనున్నారు.



# రూ. 4.29 కోట్ల వ్యయంతో ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి

**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధిని రూ. 4.29 కోట్ల వ్యయంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినట్లు రాష్ట్ర రవాణా బీ.సీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.గురువారం సాయంత్రం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా ) రూ. 4.29 కోట్ల నిధులతో నిర్మించిన ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పనులను మంత్రి పొన్నం ప్రభాకర్, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, హైమావతి, సిద్దిపేట అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, కుడా వైస్ ఛైర్మన్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం స్విచ్ ఆన్ చేసి సెంట్రల్ లైటింగ్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కుడా నిధులతో ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఎల్కతుర్తి అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు ఆస్పత్రి ఉన్నతీకరణ, విద్యుత్ ఉపకేంద్రం, రోడ్లు, ఇతరత్రా అభివృద్ధి పనులు మంజూరు అయి ఉన్నాయని అన్నారు. బాసర ఐ.ఐ.ఐటీ క్యాంపస్ ఏర్పాటుకు స్థల సేకరణతో పాటు ఇతరత్రా కారణాలవల్ల ఆలస్యమైందని, కానీ వచ్చే ఏడాది తప్పకుండా తీసుకువస్తామన్నారు. వంగరలో కూడా నవోదయ విద్యాలయం ఏర్పాటుకు స్థల సేకరణ జరుగుతుందని, వీలైనంత తొందరలో తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలను తీసుకురావడం జరిగిందని, ఐదు కోర్సులతో తరగతులు జరుగుతున్నాయన్నారు. కోహెడలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ జరుగుతుందని, విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు. హుస్నాబాద్ ఆసుపత్రిని 150 నుండి 250 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేసి పీజీ కోర్సులకు అందించే విధంగా వైద్యారోగ్య శాఖ మంత్రిని కోరినట్లు తెలిపారు. త్వరలో వీటిని ప్రారంభించుకోబోతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, కుడా సి.పి.వో అజిత్ రెడ్డి, ఈ.ఈ భీమ్ రావు, విద్యుత్ శాఖ అధికారులు, మండల అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.



## ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల విధులను నిర్వహించనున్న రిటర్నింగ్ అధికారులకు, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ తరగతులు





**జై భీమ్ న్యూస్ వరంగల్**

గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల విధులను నిర్వర్తించనున్న రిటర్నింగ్ అధికారులకు, సహాయ రిటర్నింగ్ అధికారులకు రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు, జిల్లా శిక్షణ నోడల్ అధికారి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వహించాలని హితవు పలికారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా ప్రతి అధికారి పూర్తి నిబద్ధతతో పని చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన తక్షణమే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావాలని, అభ్యర్థులు ఎన్ని నామినేషన్లు సమర్పించిన వాటిని పూర్తిగా పరిశీలించి, ఆమోదించినవి, తిరస్కరించినవి, తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా ప్రకటించాలని సూచించారు. సమయపాలన కచ్చితంగా పాటించాలని,ఎన్నికలు పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించి పోలింగ్, కౌంటింగ్ సమయంలో సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామిరెడ్డి, డిప్యూటీ సీఈఓ , జిల్లాలోని ఎన్నికల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ

**బతుకమ్మ కుంట పునరుద్దరణ శభాష్ అంటూ సురేఖ కితాబు**
**ఎండోమెంటు భూముల పరిరక్షణకు హైడ్రా సాయం కావాలన్న మంత్రి**
**సీఎం అనుమతితో చర్యలు తీసుకునేందుకు యత్నిస్తామన్న రంగనాథ్**

**హైదరాబాద్ : (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖతో గురువారం సచివాయలంలోని ఫారెస్టు మినిస్టర్ ఛాంబర్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ అయ్యారు. బతుకమ్మ కుంట పునరుద్ధరణ విషయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను మంత్రి సురేఖ అభినందించారు. బతుకమ్మ కుంట పునరుద్దరణకు శభాష్ అంటూ కితాబు ఇచ్చారు. అయితే, తన పరిధిలో ఉన్న ఎండోమెంటు శాఖలోని భూముల పరిరక్షణకు హైడ్రా సాయం అవసరమని మంత్రి గుర్తు చేయగా... సీఎం అనుమతితో చర్యలు తీసుకుంటామని రంగనాథ్,మంత్రి సురేఖకు వివరణ ఇచ్చారు.దేవాదాయ శాఖ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని పరిక్షించేందుకు ఇప్పటికే డీజీపీఎస్ సర్వే చేపడుతున్నట్టు చెప్పారు. అందుకోసం ప్రభుత్వ పరంగా... శాఖ పరంగా కావాల్సిన సాంకేతిక అంశాలపై దృష్టి సారిస్తామని చెప్పారు. హైడ్రా వచ్చాక చేపట్టిన పనుల వివరాలను రంగనాథ్... మంత్రికి సమగ్రంగా వివరించారు. అయితే, మంచి పనులు చేసే సందర్భంగా కొన్ని ఇబ్బందులు ఎదరవుతాయని... కానీ, సామూహిక ప్రయోజనంలో భాగంగా చేశారని మంత్రి సురేఖ కొనియాడారు. హైడ్రా చేస్తున్న పనులు రానున్న కాలంలో అందరికీ తెలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వరంగల్ నాలాల ఆక్రమణలను కూడా రంగనాథ్‌తో చర్చించారు. వాటిని పరిష్కరించేందుకు తమకు సహకరించాలని అన్నారు. అందుకు ఆయన సుముఖత తెలిపారు. కాగా, బతుకమ్మ కుంట వేడకులకు మంత్రి సురేఖను, రంగనాథ్ ఆహ్వానించారు.

## వృద్ధాప్య తల్లితండ్రులను పట్టించుకోకపోతే..

**ఆస్తి అనుభవించే హక్కు లేదు: సుప్రీంకోర్టు**



**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలకు వారి ఆస్తులను అనుభవించే హక్కు లేదని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. అలా ప్రవర్తించే సంతానాన్ని బయటకు వెళ్లగొట్టొచ్చని తేల్చిచెప్పింది. బిడ్డల నిరాదరణకు గురయ్యే తల్లిదండ్రులకు 2007లో ప్రభుత్వం తీసుకొచ్చిన తల్లిదండ్రుల వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం అండగా నిలుస్తుందని వ్యాఖ్యానించింది. కుమారుడు తమ సంరక్షణ బాధ్యతలు చూసుకోవడం లేదంటూ మహారాష్ట్రకు చెందిన 80 ఏళ్ల వృద్ధ జంట సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. ఈ తీర్పు వెలువడింది. తల్లిదండ్రుల సంరక్షణ, పోషణ చట్టం ప్రకారం.. ఏర్పాటైన ట్రైబ్యునళ్లు..కన్నవారిని పట్టించుకోని బిడ్డల విషయంలో సత్వర విచారణ జరుపుతాయని తెలిపింది. ఇలాంటి వివాదాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు బదిలీ చేసిన ఆస్తిపై యాజమాన్య హక్కులు తిరిగి బాధితులకే దక్కేలా ఆదేశించే అధికారం ఆ ట్రైబ్యునళ్లకు ఉంటుందని ధర్మాసనం స్పష్టంచేసింది.

## చిప్ప వెంకటేశ్వర్లు నేతకు అరుదైన గౌరవం

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ నెల 27న హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించనుంది. ఈ వేడుక విజయవంతం కావడానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఆధ్వర్యంలో 56 మందితో ఏర్పాట్ల కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీలో వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ చేనేత సెల్ నాయకుడు చిప్ప వెంకటేశ్వర్లు నేతను వైస్ చైర్మన్‌గా నియమించడం విశేషం. ఏర్పాట్లను పర్యవేక్షించే బాధ్యతలు ఆయనకు అప్పగించబడ్డాయి. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ, పీసీసీ అధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ తనపై ఉంచిన నమ్మకానికి చిప్ప వెంకటేశ్వర్లు నేత కృతజ్ఞతలు తెలిపారు.

## వరంగల్ అర్బన్‌లో మద్యం షాపుల లాటరీ డ్రా



**వరంగల్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025%–%2027 సంవత్సరాల మధ్య మద్యం పాలసీ ప్రకారం కొత్తగా రిటైల్ మద్యం షాపుల కేటాయింపులో భాగంగా గురువారం వరంగల్ అర్బన్ డివిజన్‌లో లాటరీ డ్రా నిర్వహించారు. మొత్తం 67 ఏ4 రిటైల్ షాపులలో %–% గౌడ వర్గానికి 15 షాపులు, ఎస్సీ వర్గానికి 10 షాపులు, ఎస్టీ వర్గానికి ఒక షాప్ ప్రభుత్వం కేటాయించింది. ఈ లాటరీ డ్రాను జిల్లా కలెక్టర్ స్నేహ శభారిష్ ఆధ్వర్యంలో హన్మకొండలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ. ఆంజనీరావు (డిప్యూటీ కమిషనర్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ వరంగల్), కె. చంద్రశేఖర్ (జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి), ఆర్. ప్రేమలత (జిల్లా ట్రైబల్ డెవలప్మెంట్ అధికారి), శ్రీయం. నవీన్‌కుమార్ (జిల్లా వెనుకబడిన తరగతుల డెవలప్మెంట్ అధికారి), బి. నిర్మల (జిల్లా పెడ్యాప్స్ కులాల డెవలప్మెంట్ అధికారి) తదితరులు పాల్గొన్నారు. రెవెన్యూ క్యాటగిరీ షాపుల ఎంపికను పారదర్శకంగా పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

## గొల్ల బుద్ధారం తండాలో తీజ్ ఉత్సవాల నిమజ్జనం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా జై భీమ్ న్యూస్**

భూపాలపల్లి జిల్లా గొల్ల బుద్ధారం పెద్ద తండాలో తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగిన తీజ్ ఉత్సవాలు గురువారం నిమజ్జనంతో ముగిశాయి. "ఏక్ జాత్ %–% ఏక్ వాత్ %–% ఏక్ వాట్" అనే నినాదంతో, బంజారా కుటుంబం తమ సంస్కృతి, సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేస్తూ రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో జరుపుకునే పవిత్ర పండుగగా తీజ్ ఉత్సవాలను నిర్వహించారు. తీజ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు లావుడియా గోపాల్ నాయక్, అజ్మేర ప్రభు, అజ్మీర జైపాల్, నునావత్ రాజు నాయక్, లావుడియా రాము నాయక్, దాసు నాయక్, అజ్మీర గోపీనాయక్, బికన్ నాయక్, అజ్మీర సర్దార్ రతన్ నాయక్ తదితర కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో మహిళలు, గ్రామస్తులు ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. భారీ వర్షం కురిసినా గ్రామ ప్రజలు, యువత, మహిళలు కలిసి ఉత్సాహంగా ఊరేగింపుగా బుట్టలను తీసుకువెళ్లి ఆటపాటల మధ్య నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు లావుడియా పల్లవి రాజు నాయక్ ప్రత్యేకంగా పాల్గొన్నారు. అదేవిధంగా అజ్మేర ప్రభు, అజ్మీర రంజిత్, డాక్టర్ చందు, జరుపుల ధన్ సింగ్, గోవర్ధన్, రామన్న, మీజిత్ రామ్, ప్రతాప్, సంత్రామ్, పాండు, రవి, పరం నాయక్, బాబు నాయక్, లావుడియా రఘురాం, ఉదయ్ సింగ్, జల్ సింగ్, బాలు నాయక్, గణపతి, లావుడియా గోవర్ధన్, హేమానాయక్, సునీల్, జైపాల్, సందీప్, సంతోష్, రాజు నాయక్, కార్తీక్, సర్దార్ నవీన్, రాములు నాయక్, రాజన్న, సంతోష్, రామ్ దాస్, లావుడియా నవీన్, అజ్మేర జగన్, గోవింద నాయక్, సమ్మయ్య, అసిలాల్, రతన్ సింగ్, సంత్ రామ్, వసంత్ రామ్ తదితరులు పాల్గొన్నారు. తీజ్ ఉత్సవాల విజయవంతమైన నిర్వహణలో సహకరించిన గ్రామ పెద్దలకు, కాలనీ పెద్దమనుషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కమిటీ సభ్యులు.



## మల్లంపల్లి ముద్దుబిడ్డ.. డి.ఎస్.పి.గా మౌనిక



**ములుగు జిల్లా జై భీమ్ న్యూస్**

మల్లంపల్లి గ్రామానికి చెందిన అల్లెపు మౌనిక, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ప్రకటించిన గ్రూప్–1 ఫలితాల్లో డి.ఎస్.పి.గా ఎంపికై గ్రామానికి గౌరవం తీసుకొచ్చింది. పేద కుటుంబంలో పుట్టి, బలహీన వర్గానికి చెందినప్పటికీ పట్టుదలతో చదువుకొని రాష్ట్ర స్థాయి ఉద్యోగాన్ని సాధించడం మౌనిక విజయానికి గ్రామ ప్రజలు విశేషంగా అభినందనలు తెలిపారు. గురువారం రోజు మల్లంపల్లి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మౌనికకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ %–% మౌనిక కృషి ఆదర్శనీయం, అభినందనీయం. చదువు కన్నా గొప్ప ఆయుధం మరొకటి లేదని ఆమె నిరూపించింది. పేదరికం అడ్డంకి కాదని, అకుంఠిత దీక్షతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని మౌనిక చూపించింది" అన్నారు. తల్లిదండ్రుల త్యాగం, గురువుల ప్రోత్సాహం వల్లే ఈ విజయం సాధ్యమైందని గుర్తు చేశారు. మౌనిక ఎంపిక మల్లంపల్లి మండలానికే కాకుండా ములుగు జిల్లాకు గర్వకారణంగా మారిందని, గ్రామ యువతీ యువకులు ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు గోల్కొండ రాజు, చిదర సంతోష్, మొర్రి రాజుయాదవ్, పొనుగంటి రవి, కానుగంటి సతీష్, కుక్కల సంపత్, ఎస్.ఆర్. రాజు, ఎడ్ల అనీల్ రెడ్డి, గోల్లెన సంతోష్, భూపతి మధు, మహ్మద్ బాబుల్, జింక వేణు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలకు దసరా సెలవులు

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

రాష్ట్రంలోని అంగన్వాడి కేంద్రాలకు దసరా సెలవులు ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం. ఈ మేరకు సంబంధిత శాఖ జీవో జారీ చేసింది. ఈ నెల 27వ తేదీ నుంచి అక్టోబర్ 4వ తేదీ వరకు అంగన్వాడి కేంద్రాలకు సెలవులు అమలులో ఉంటాయని ఆదేశాల్లో పేర్కొంది. పిల్లల దసరా సెలవులు, పాఠశాలల షెడ్యూల్‌ను దృష్టిలో ఉంచుకుని అంగన్వాడి కేంద్రాలకు కూడా ఈ విరామం కల్పించామని ప్రభుత్వం వెల్లడించింది.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు : మంత్రి పొన్నం ప్రభాకర్





**హన్మకొండ జిల్లా (భీమదేవరపల్లి) జై భీమ్ న్యూస్**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. భీమదేవరపల్లి మండలం ములుకనూరులో గురువారం జరిగిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని 69 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ %-% కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ఇండ్ల మంజూరు జరిగిందని, రెండో విడతలో అర్హులందరికీ ఇండ్లు కేటాయించనున్నట్లు తెలిపారు. ప్రజలు దరఖాస్తులు చేసుకుంటే వాటిని స్వీకరించి సమీక్షించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, భీమదేవరపల్లి తహసిల్దార్ రాజేష్, వేలేరు తహసిల్దార్ కోమి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**కొత్తపల్లిలో సెంట్రల్ లైటింగ్ ప్రారంభం..**

హనుమకొండ జిల్లా కొత్తపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ను రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం సాయంత్రం ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ఆర్డీవో రాథోడ్ రమేష్, విద్యుత్ శాఖ అధికారుల సమక్షంలో స్విచ్ ఆన్ చేసి సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన మంత్రి అనంతరం విద్యుత్, రహదారుల శాఖ అధికారులతో చర్చలు జరిపారు.

## డ్రంకెన్ డ్రైవింగ్ కేసులో పలువురికి జరిమానా

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**



వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డ 17 మంది వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం మొత్తం రూ. 21,200/- జరిమానా విధించారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారికి కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు. ప్రజలందరూ రోడ్డు భద్రతను కాపాడేందుకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే సుజాత సూచించారు.

## మడికొండలో నవరాత్రి మహా అన్నదాన కార్యక్రమం



**హన్మకొండ జిల్లా (మడికొండ) జై భీమ్ న్యూస్**

64వ డివిజన్ మడికొండలో భగీరథ వాటర్ ట్యాంక్ వద్ద రావణ యూత్ ఆధ్వర్యంలో, జిట్ట కన్నయ్య కుటుంబ సభ్యుల సహకారంతో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపల్లి రఘు చందర్, 46వ డివిజన్ అధ్యక్షులు వస్కుల నాగరాజు, 64వ డివిజన్ అధ్యక్షులు కుర్ల మోహన్, పిఏసి ఎస్ డైరెక్టర్ దువ్వ శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంటెస్ట్ కార్పొరేటర్ బైరి లింగమూర్తి, కాంటెస్ట్ కార్పొరేటర్ 46వ డివిజన్ వాస్కుల శంకర్, గ్రామ అధ్యక్షులు దువ్వ విజయ్, కొప్పుల నవీన్, ఆరె రమేష్, పెనుకుల వినయ్, జిట్టా చంటి, రావణ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మహా అన్నదానంలో పాల్గొన్న భక్తులు, ప్రజలకు భోజనాన్ని సమర్పించి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో కొనసాగించారు.

## కరీంనగర్‌లో ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళన శిక్షణ ప్రారంభం




**కరీంనగర్ జిల్లా జై భీమ్ న్యూస్**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల రెండు రోజుల సమ్మేళన శిక్షణ కార్యక్రమాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మంత్రులతో కలిసి హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు సేవలాల్ మహారాజ్, డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల శిక్షణ తరగతులను మంత్రులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ఇతర ముఖ్య నేతలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్తీకమాస మహా రుద్రయాగానికి కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి ఆహ్వానం

**పరకాల జై భీమ్ న్యూస్**

పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా నవంబర్ 3వ తేదీన నిర్వహించనున్న కార్తీకమాస మహా రుద్రయాగంకు భక్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆలయ చైర్మన్ రాజేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సమితి సభ్యులతో కలిసి వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని కలసి, ఆహ్వాన పత్రికను అందించారు. ఇకపై ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ %-% కార్తీకమాసం పవిత్ర నెలలో జరుగుతున్న ఈ మహా రుద్రయాగానికి హాజరయ్యే భక్తులందరికీ ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ తరపున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. సభలో భక్తుల తరలివచ్చి పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు.



## ఉర్సు గుట్ట ప్రభుత్వ భూమి కబ్జా కలకలం





**వరంగల్ జై భీమ్ న్యూస్**

నగరం నడిబొడ్డున ఉన్న ఉర్సు గుట్ట వద్ద దాదాపు ఒక ఎకరం ప్రభుత్వ భూమిని బడా వ్యాపారి అక్రమంగా కబ్జా చేసిన ఘటన పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం స్పష్టంగా ఆ భూమి ప్రభుత్వ ఆస్తి అని ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, సంబంధిత వ్యాపారి ఆదేశాలను పట్టించుకోకుండా సర్వే నంబర్ 355లో ప్రహారీ గోడ నిర్మాణం చేపట్టాడు. ఈ భూమి ఆనుకుని ఉన్న పట్టా భూమిని కొనుగోలు చేసిన తర్వాత, దానిని ప్రభుత్వ భూమిలో కలిపి కబ్జా చేస్తున్నాడనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు కబ్జాదారులకే మద్దతు ఇస్తున్నారా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే ఈ ఘటనపై విచారణ జరిపిన కలెక్టర్ ఆధారాలు సేకరించి, భూమిని రక్షించాల్సిందిగా రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే, ఆదేశాల తర్వాత కూడా ప్రహారీ గోడ నిర్మాణం ఆగకపోవడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. చివరికి ఖిల్లా వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్ జోక్యం చేసుకుని, వ్యాపారికి ప్రహారీ గోడ పనులను తక్షణమే ఆపాలని ఆదేశించారు. అదనంగా, కబ్జా చేసిన వ్యాపారికి నోటీసులు జారీ చేసే ప్రక్రియను ప్రారంభించారు. స్థానికులు ఈ వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వ భూమిని రక్షించకపోతే కలెక్టర్, రెవెన్యూ అధికారులు పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుంది అని హెచ్చరిస్తున్నారు.

## పక్కదారిపట్టిన సూపర్ సిక్స్‌పై స్వల్పకాలిక చర్చ

**వైకాపా సభ్యుడు రమేశ్ యాదవ్ వ్యాఖ్యలు**
**క్షమాపణలు చెప్పాలని మంత్రుల డిమాండ్**
**చర్చను నేటికి వాయిదా వేసిన ఛైర్మన్**

**అమరావతి,సెప్టెంబర్25(జై భీమ్ న్యూస్):**

సూపర్ సిక్స్‌పై స్వల్పకాలిక చర్చ సందర్భంగా ఏపీ శాసన మండలిలో తీవ్ర గందరగోళం నెలకొంది. హామీలు అమలు చేయకుండానే సూపర్ హిట్ అంటూ కూటమి సర్కారు మోసగిస్తోందని వైకాపా సభ్యుడు రమేశ్ యాదవ్ ఆరోపించగా మంత్రులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. హామీల అమలును జీర్ణించుకోలేకే వైకాపా నేతలు కడుపుమంటతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. సుదీర్ఘ కాలం సీఎంగా పనిచేసిన చంద్రబాబును కుప్పం ఎమ్మెల్యే అంటూ సంబోధించిన వైకాపా ఎమ్మెల్సీ రమేశ్ యాదవ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వైకాపా సభ్యుడు సీఎంను కుప్పం ఎమ్మెల్యే అని మాట్లాడారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. రికార్డులను పరిశీలించి ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. సీఎంను అగౌరవపరిచినందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం సభా నాయకుడు.. ఆ విషయాన్ని వైకాపా సభ్యుడు ఎలా మర్చిపోతారని మంత్రి నాదెండ్ల మనోహర్ నిలదీశారు. సభలో పరిణామాలు సభా సంప్రదాయాలకు విరుద్ధంగా ఉన్నాయని మండలి ఛైర్మన్ మోషేనురాజు అన్నారు. జరిగిన పరిణామాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించినట్లు- తెలిపారు. సభ్యుడు రమేశ్ యాదవ్ మాటలు అభ్యంతరకరంగా ఉన్నాయన్నారు. ఆయన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తామన్నారు. పెద్దల సభలో సభ్యులు హుందాగా వ్యవహరించాలని పేర్కొన్నారు. సూపర్ సిక్స్‌పై లఘు చర్చను శుక్రవారానికి వాయిదా వేశారు. వ్యవసాయంతో పాటు- సూపర్ సిక్స్ అంశాలు చర్చించాలని నిర్ణయించారు.

## గ్రూప్స్ సిలబస్‌పై స్పష్టత ఇవ్వాలి

**కోటూరి మానవతారాయ్**



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**


టీఎస్పీఎస్సీ గ్రూప్స్ పోటీ పరీక్షల సిలబస్‌లో మార్పులు, చేర్పులపై నిరుద్యోగులకు స్పష్టత ఇవ్వాలని తెలంగాణ విద్యార్థి%-%నిరుద్యోగ జేఏసి చైర్మన్ కోటూరి మానవతారాయ్ డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం ఆయన తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ మరియు సిలబస్ కమిటీ ఛైర్మన్ ఆచార్య వి. బాలకృష్ణా రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మానవతారాయ్ మాట్లాడుతూ %-% గత ప్రభుత్వం పక్షపాత దోరణితో తెలంగాణ ఉద్యమ చరిత్రలోని అనేక ముఖ్య ఘట్టాలను పుస్తకాలలో చేర్చకుండా విస్మరించిందని విమర్శించారు. 2009 డిసెంబర్ 23న మాజీ కేంద్ర హోంమంత్రి చిదంబరం తెలంగాణకు వ్యతిరేకంగా ప్రకటన చేసిన వెంటనే, డిసెంబర్ 24న తన నేతృత్వంలో 14 మంది విద్యార్థులు ఓయూ ఆర్ట్స్ కాలేజీ ముందు ఆమరణ దీక్ష ప్రారంభించారని గుర్తుచేశారు. ఆ దీక్షలకు సంఘీభావంగా కేయూ సహా ఇతర విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు దీక్షలు చేపట్టారని తెలిపారు. ఈ దీక్షలకు సంఘీభావం తెలపడానికి ఆ రోజుల్లో నాగం జనార్థన్ రెడ్డి, తుళ్ల దేవేందర్ గౌడ్ తదితర టిడిపి ఎమ్మెల్యేలు రాగా, వారి తరపున దూతగా వచ్చిన రేవంత్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్రావులను విద్యార్థులు స్వాగతించారని చెప్పారు. అయితే అనంతరం విద్యార్థుల ఆగ్రహానికి లోనైన నాగం, దేవేందర్ గౌడ్ వాహన శ్రేణి ధ్వంసమైందని, పెద్ద పెద్ద ఇన్నోవా వాహనాలను విద్యార్థులు బోర్లా తిప్పేసిన ఘటనలు జరిగాయని గుర్తు చేశారు. ఈ కలకలంలో కొందరు విద్యార్థి నేతలపై కేసులు నమోదు చేసి జైలుకు పంపారని, అంతేకాక దీక్షా శిబిరంలో ఎర్రబెల్లి తుపాకి పడిపోవడం వల్ల కాసేపు సంచలనం రేగిందని, చివరకు అది ఆయనకే చెందినదని పోలీసులు వెల్లడించారని వివరించారు. ఇలాంటి మలుపు తిప్పిన ఉద్యమ ఘట్టాలను లిఖింపని చరిత్రగా మిగిల్చకుండా పుస్తకాల్లో చేర్చాలని మానవతారాయ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ నేతలు భీమ్ రావు నాయక్, బండి నరేష్, హేమంత్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా పోస్ట్‌లపై ఆంక్షలు

**సైబర్ నేరస్తులపై కఠిన చర్యలు**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

సోషల్ మీడియా వేదికగా పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు రాష్ట్ర పోలీస్ శాఖ పెద్ద ఎత్తున చర్యలు ప్రారంభించింది. ఈ మేరకు డీజీపీ రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్లకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం, నకిలీ ప్రొఫైల్స్, ఆన్‌లైన్ మోసాలు, మహిళలపై వేధింపులు వంటి నేరాలకు పాల్పడుతున్న వారిపై రౌడీ షీట్లు, హిస్టరీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు తెరవాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. సైబర్ నేరాలను అరికట్టేందుకు సైబర్ క్రైమ్ విభాగం పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని కూడా సూచించారు. ఇకపై సోషల్ మీడియాలో బాధ్యతారహితమైన పోస్టులు పెట్టే వ్యక్తులు కఠిన చర్యలకు గురికావాల్సి ఉంటుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.



GOVERNMENT OF TELANGANA
(POLICE DEPARTMENT)

Officer of the,
Asst. Commissioner of Police,
Cyber Crime Police Station, Hyd.
Dated. 23-09-2025.

No. 4055 /OW/ACP-CCPS/HYD/2025

**MEMO**

Sub:- Cyber Crime Police Station – Hyderabad City – Instructions to open Suspect/History Sheets on all the habitual and addicted offenders / accused persons who are involved in Social Media offences and financial Frauds and ensure close surveillance over their activates to curb their nefarious conduct – Regarding.

Ref:-
1. Rc.No. 335/R1-NS (1)/2025 Dated:- 05-09-2025 of O/o The Director General of Police, Telangana State, Hyderabad.
2. Provisions Laid Down in the Telangana State Police Manual and the Bharatiya Nyaya Sanhita (BNS)
3. Circular Memorandum ID No. 136/SC-IV/TGCSB/2024, Dated. 30.10.2024 of O/o The Director, TGSCB, Hyderabad issued to all the Commissioner of Police, Superintendents of Police
4. Lr.No. OW/Camp/CP-Hyd/2025, Datd. 03.04.2025 of O/o The Commissioner of Police, Hyderabad City along with legal opinion dated. 19.03.2025 of Sri E. Ramulu, Legal Advisor.
5. ID.No. 240/SC-IV/TGCSB/2025, Dated. 23.08.2025 of O/o The Director, TGCSB, Hyderabad.

&& && &&

With reference to the subject cited, it is to submit that, vide 1st reference cited received a memorandum from the Director General of Police, Telangana State, Hyderabad, directing to open Suspect/History Sheets for habitual and addicted offenders involved in Social Media offences and Financial Frauds.

In this regard, it is instructed to all Inspectors/SI's of Cyber Crime Police Station are instructed to identify such accused persons, open and maintain Suspect/History Sheets in CCPS records, and ensure close surveillance over their activities to curb their nefarious conduct and manage the activities of habitual or potentially repeat offenders effectively.

Therefore, under provisions of Order No. 600-1, Clause-B&C of T.S.P.M. Part-I and Volume –II and section 111 of the newly enacted Bharatiya Nyaya Sanhita (BNS) It is hereby ordered to open and maintain **Suspect/History Sheets,** of such offenders even if they are not yet convicted, fall under the category of "Suspects", one of the classifications of history sheeters and submit compliance reports to this office within the stipulated time.

Acknowledge the receipt of the memo.

Asst. Commissioner of Police,
Cyber Crime PS, Hyderabad City.

Asst. Commissioner of Police
CYBER CRIME PS
Hyderabad City

To,
All Inspectors/SI's,
Cyber Crime PS, Hyderabad City.

**Copy submitted W/Cs to**
1. The Addl. Commissioner of Police, Crimes, Hyderabad City, for favour of information.
2. The Dy. Commissioner of Police, Cyber Crime Unit, Hyderabad City, for favour of information.
3. The Inspector of Police CCRB, for favour of information.

# బాధ్యతారహితంగా జగన్ వ్యవహారం

**రప్పా..రప్పా అంటూ చేస్తున్న వ్యాఖ్యలు దుర్మార్గం**
**సంఖ్యాబలం లేకుండా**
**విపక్షహోదా ఎలా కోరుతారు**
**ఎన్టీఆర్ హయాం నుంచి రాజకీయాల్లో ఉన్నాం**
**ఇలాంటి దుస్థితి గతంలో ఎప్పుడూ చూడలేదు**
**అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆవేదన**

**అమరావతి,సెప్టెంబర్25(జై భీమ్ న్యూస్):**

వైకాపా నేత జగన్.. ప్రజల పట్ల బాధ్యత లేకుండా వ్యవహరిస్తూ ప్రతిపక్ష హోదా అడుగుతున్నారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై చర్చ సందర్భంగా స్పీకర్ మాట్లాడారు. వైకాపా నేతలు ఇటీవల చేస్తున్న 'రప్పా రప్పా' డైలాగులపై ఆగ్రహం వెలిబుచ్చారు. ఎన్టీఆర్ హయాం నుంచి తాము రాజకీయాల్లో ఉన్నామని.. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి లేదని స్పీకర్ అన్నారు. వైకాపా సభ్యులు సభకు రాకుండానే ప్రశ్నలు పంపించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో గౌతు లచ్చన్న పార్టీ తరఫున 64 మంది ఎన్నికైతే ప్రతిపక్ష హోదా ఇచ్చారని.. అయితే సభ్యులు కొందరు పార్టీ మారిన నేపథ్యంలో ఆయన ప్రతిపక్ష హోదాను స్వయంగా వదులుకున్నారని గుర్తు చేశారు. జగన్ మాత్రం సంఖ్యాబలం లేకున్నా ప్రతిపక్ష హోదా అడగటమేంటని ప్రశ్నించారు. 'సభాపతిగా నేను ఈ కుర్చీలో కుర్చున్నా నాకు కూడా కొంత ఆవేదన కలుగుతోంది. ప్రెస్ మీట్, సోషల్ మీడియాలో రోజు చూస్తున్నాం వారు మాట్లాడే తీరు. మళ్లీ మేమే వస్తాం మీ అంతుచూస్తాం, పీకలు కోస్తాం... రప్పా రప్పా అంటూ సినిమా డైలాగులు. ఎన్టీఆర్ పార్టీలోనే మేము కూడా ఓడిపోలేదా.... ఓడిపోతే రప్పా రప్పా నా.... ఇందిరాగాంధీ వంటి మహనాయకురాలు ఓడిపోలేదా. మీలా మాట్లాడలేను ఆవేశం వస్తుంది.. అయితే కంట్రోల్ చేసుకోవాల్సి వస్తుంది' అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు వస్తాయని.. అయితే ప్రతిపక్షంగా ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడంలో లోటుపాట్లు- ఉంటే అసెంబ్లీకి వచ్చి చెప్పాలని సూచించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని... ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఇక్కడ ఉంటారని తెలిపారు. సభకు రారు, ఎమ్మెల్యేలను రానివ్వరు... క్వశ్చన్లు మాత్రం పంపుతున్నారని.. ప్రజలు దీన్ని ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. 'రాజకీయ కారణాలతో కొంతమంది సభ్యులు వెళ్లిపోతే.. ఆయన తనకు నెంబర్ లేదని సభకు వచ్చి ప్రతిపక్షనేతగా రాజీనామా ఇచ్చేశారు. ఇప్పుడు నెంబర్ లేకుండా నాకెందుకు ఇవ్వరు అంటున్నారు. చివరకు నాపై హైకోర్టుకు వెళ్లారు.... ఇప్పుడు సుప్రీంకోర్టుకు వెళ్లారు. నేను ఎక్కువ మాట్లాడలేను.. అయినా మాట్లాడాలని అనిపించింది. పిల్లల భవిష్యత్తు.. రాష్ట్ర భవిష్యత్త కోసం అందరూ పనిచేయాలి' అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. శాసనసభలో రాష్ట్రంలో శాంతి భద్రతలు అంశంపై చర్చను గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస్ రావు ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారని విమర్శించారు. సామాన్య ప్రజల ప్రాథమిక హక్కులను హరించారని మండిపడ్డారు. పల్నాడులో రాజకీయ కక్షతో హత్యలు చేశారని గుర్తుచేశారు. చంద్రయ్యను పట్టపగలు నడి రోడ్డుపై హత మార్చారని తెలిపారు. అందుకనే వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు మట్టి కరిపించారంటూ యరపతినేని వ్యాఖ్యలు చేశారు.

## వరంగల్ కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**జై భీమ్ న్యూస్ వరంగల్**

గౌరీమాతకు పూజలు నిర్వహించిన ఆదనవు కలెక్టర్, డిఆర్ ఓ, అధికారులు, మహిళలు బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా యంత్రాంగం, తెలంగాణ గజిటెడ్, నాన్ గజిటెడ్, రెవిన్యూ, 4వ తరగతి ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగినులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఈ ఉత్సవంలో భాగస్వాములయ్యారు. కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంగా ఆడిపాడారు. ఆదనవు కలెక్టర్. సంధ్యారాణి, డి.ఆర్.ఓ విజయలక్ష్మి, జిల్లా అధికారులు, తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని గౌరీమాతకు, రంగురంగుల పూలతో ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేసిన బతుకమ్మలకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యం%ౌ

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న జనగామ కలెక్టర్



**వరంగల్ జై భీమ్ న్యూస్**

జనగామ జిల్లా కలెక్టర్ పర్మార్ పింకెష్ కుమార్ ఐఏఎస్ గురువారం వరంగల్‌లోని ప్రముఖ శ్రీ భద్రకాళి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. దేవస్థాన అర్చకులు కలెక్టర్ కి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి, ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. అమ్మవారి ఆలయ పరిసరాలు పరిశీలించిన కలెక్టర్, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలని దేవస్థానం అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ శ్రేయస్సు, శాంతి చేకూరాలని" ఆకాంక్షించారు.

## స్థానిక ఎన్నికలపై బిఆర్ఎస్ అప్రమత్తం

**నేతలను అలర్ట్ చేసిన వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**
**ముఖ్యనేతలతో కెటిఆర్, హరీష్ రావుల టెలి కాన్ఫరెన్స్**

**హైదరాబాద్,సెప్టెంబర్25(జై భీమ్ న్యూస్):**

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా జరిగే అవకాశం ఉందన్న సమాచారంతో బిఆర్ఎస్ అప్రమత్తం అయ్యింది. పార్టీ శ్రేణులను,కార్యకర్తలను అలర్ట్ చేసింది. ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సూచించారు. పార్టీ నేతలతో కేటీఆర్, హరీశ్‌రావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు- చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను ఆదేశించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. అందరితో మమేకమై ఉండే గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని.. ప్రజలు భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ వైపు ఎదురు చూస్తున్నారన్నారు. హామీలు అమలు చేయకపోవడం, ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక సమస్యల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పల్లె ప్రగతి పేరిట గ్రామీణ ప్రాంతాల్లో భారత రాష్ట్ర సమితి హయాంలో చేసిన కార్యక్రమాలు, వాటి ఫలితాలు.. ఇప్పుడు పల్లెల్లో పరిస్థితిని కూడా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని వివరించారు. బతుకమ్మ పండుగకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన ఏర్పాట్లు- చేయలేదని, తెలంగాణ సంస్కృతి పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. స్థానికంగా భారత రాష్ట్ర సమితి నేతల ద్వారా బతుకమ్మ కోసం ఏర్పాట్లు- చేసేలా చూడాలని సూచించారు. అదే సందర్భంలో ప్రజలతో నిత్యం సంబంధాలు నెరుపుతూ ముందుడాలని అన్నారు.

## గత వైకాపా పాలనలో అరాచకం

**తనపై 17 కేసులు..అందిరపైనా కేసులే**
**నక్సల్స్ క్లైమోర్ మైన్స్ పేల్చిన బతికా**
**అదంతా శ్రీవారి అనుగ్రహమని చెప్పాల్సిందే**
**రాష్ట్ర భవిష్యత్ కోసం ప్రాణాలు పోయినా ఫర్వాలేదు**
**అసెంబ్లీలో చంద్రబాబు ఉద్వేగపూరిత ప్రసంగం**

**అమరావతి,సెప్టెంబర్25(జై భీమ్ న్యూస్) :**

గత ప్రభుత్వ హయాంలో అందరూ బాధితులేనని సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో తనపై ఎప్పుడూ ఎవరూ కేసులు పెట్టలేదని, ఏ తప్పూ చేయను కాబట్టే కేసులు పెట్టేందుకు భయపడతారని తెలిపారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. తాను ఎప్పుడూ తప్పు చేయనని, న్యాయబద్ధంగా సరిగ్గా ఉంటానని చెప్పారు. ఎవరైనా తప్పులు చేస్తే మాత్రం వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తామన్నారు. నావి కక్ష రాజకీయాలు కావని గుర్తుపెట్టుకోవాలి. అలిపిరి వద్ద నా కారును మావోయిస్టులు పేల్చారు. నాతోపాటు- కారులో ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నారు. 23 క్లైమోర్ మైన్స్ పేల్చినా కూడా నేను బయటపడ్డాను. తుపాకీతో సమస్యలు పరిష్కరిస్తామనడం సరికాదని పోరాడాను. తాను బతకడం శ్రీవారి అనుగ్రహమని అన్నారు. పేలుడు తరవాత స్ట్రెచర్‌పై ఉన్న తాను ఏంజరిగిందంటే నక్సల్స్ దాడి అని చెప్పారు. అందుకే వారు జనజీవన స్రవంతిలోకి రావాలని మావోయిస్టులకు పిలుపునిచ్చాను. పోరాడితే నాపై దాడి చేసే పరిస్థితి. కానీ, నేను భయపడలేదు. రాష్ట్ర భవిష్యత్ కోసం నా ప్రాణాలు పోయినా ఫర్వాలేదని కష్టపడ్డాను. రాయలసీమ రత్నాల సీమగా మారుతోంది. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే పార్టీలు ఉండాలి. కూటమి ప్రభుత్వం పద్ధతి ప్రకారం పని చేస్తోంది. అవసరమైతే చట్టాలకు మరింత పదును పెడతాం. నేర ప్రవృత్తి ఉండే వ్యక్తులను కట్టడి చేసే బాధ్యత తీసుకుందాం. 2027 నాటికి ప్రపంచంలో భారత్ నెంబర్ వన్‌గా ఉంటుంది. భారత్‌లో నంబర్ వన్ రాష్ట్రంగా ఏపీ ఉండాలన్నదే తన లక్ష్యం అన్నారు. ప్రపంచంలో తెలుగు జాతి నంబర్ వన్‌గా ఉండాలనేది ప్రభుత్వ సంకల్పం. రాయలసీమలో ఫ్యాక్షనిజం లేకుండా చేయడం తెదేపా విధానం. నేర ప్రవృత్తి ఉండే వ్యక్తులను కట్టడి చేసే బాధ్యత తీసుకుందామని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో తనపై 17 కేసులు పెట్టారు. నాపై ఎందుకు కేసులు పెట్టారని అడిగితే సమాధానం ఉండదు. కేసు వివరాలు వాట్సప్‌లో పంపిస్తామనడం అరాచకాలకు పరాకాష్ట. లోకేశ్, కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్‌రెడ్డి, ధూళిపాళ్లపై కేసులు పెట్టారు. జేసీ ప్రభాకర్‌రెడ్డిపై 66 కేసులు పెట్టారు. తెదేపా కార్యకర్తలపై 2500కుపైగా కేసులు పెట్టారు. పులివర్తి నానిపై 31, చింతమనేని ప్రభాకర్‌పై 40కి పైగా కేసులు పెట్టారు. ఎవరితోనూ పరుషంగా మాట్లాడని నిమ్మల రామానాయుడుపై 20 కేసులు, దేవినేని ఉమపై 27, ఆంజనేయులుపై 16, అయ్యన్నపై 14, బీటెక్ రవిపై 14, కూన రవికుమార్‌పై 15, కాల్వ శ్రీనివాసులపై 14 కేసులు పెట్టారు. రఘురామ కృష్ణరాజును జైలులో చిత్రహింసలకు గురి చేశారు. జేసీ ప్రభాకర్‌రెడ్డిని 45 సార్లు అరెస్టు చేశారు. రాజధాని మహిళా రైతుల ఇళ్ల బాత్రూమ్‌లపై డ్రోన్‌లు ఎగురవేశారు. న్యాయస్థానం-దేవస్థానం కార్యక్రమం చేపడితే ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. రాష్ట్రం నుంచి అనేకమంది పారిశ్రామికవేత్తలు పారిపోయారు. సింగపూర్ ప్రభుత్వంపై అనేక ఆరోపణలు చేశారు. భయపెట్టారు. అయినప్పటికీ.. రాజధాని మాస్టర్‌ప్లాన్ ఉచితంగా ఇవ్వడానికి సింగపూర్ ప్రతినిధులు అంగీకరించారు.

## నాలుగవ రోజుకు నవరాత్రి ఉత్సవాలు

**భారీగా భక్తుల రాకతో స్వయంగా పర్యవేక్షించన కలెక్టర్**

**విజయవాడ,సెప్టెంబర్25(జై భీమ్ న్యూస్):**

ఇంద్రకీలాద్రిపై వరన్నవరాత్రుల సందర్భంగా రెండవ రోజు నుంచి క్రమంగా భక్తుల సంఖ్య పెరగడం ప్రారంభించింది. నాలుగవ రోజు గురువారం శ్రీ కాత్యాయనీ దేవి అలంకృత అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఇంద్రకీలాద్రి పర్వతానికి చేరుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న స్త్రీ శక్తి పథకం ప్రభావం వల్ల మహిళా భక్తుల సంఖ్య బాగా పెరిగింది. భక్తుల సంఖ్యను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ రియల్ టైం డేటా ఆధారంగా ఎవరికీ ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తుండటంతో పాటు- భక్తులకు అవసరమైన కనీస అవసరాలతో పాటు- మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కార్యనిర్వహణాధికారి శీనా నాయక్, నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు, నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్రలు అన్ని దశల్లోనూ భక్తుల అవసరాలను గమనిస్తున్నారు. ప్రధానంగా క్యూలైన్లలోని సాధారణ భక్తులకు మంచినీరు, పాలు పంపిణీతో పాటు- ఎవరైనా అనారోగ్య పరిస్థితులు ఎదుర్కొన్న సమయంలో అవసరమైన వైద్య సహాయం వంటి అంశాలతో సహా దర్శనానంతరం లడ్డు విక్రయ కేంద్రాలు, అన్న ప్రసాద స్వీకరణ కేంద్రాలలో రద్దీని తగ్గించేందుకు అవసరమైన చర్యలు ఎప్పటికప్పుడు తీసుకోవాల్సిందిగా క్షేత్రస్థాయి అధికారులను ఆదేశిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలు పూర్తయ్యేంతవరకు ప్రతి ఉద్యోగి చిత్తశుద్ధితో అమ్మవారికి సేవ చేస్తున్నామనే భక్తి భావంతో విధులు నిర్వహించాలని ఉన్నతాధికారులు తమ తమ విభాగాలకు చెందిన సిబ్బందిని ఆదేశించారు.

## ఉద్యోగుల సమస్యలపై మండలిలో వాడీవేడీ చర్చ

**జీపీఎఫ్ సొమ్మును దారిమళ్లించిన గత వైకాపా ప్రభుత్వం**
**బకాయిలు దశలవారిగా చెల్లిస్తున్నామన్న మంత్రి కేశవ్**
**ఆర్థిక మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా బొత్స వాకౌట్**

**అమరావతి,సెప్టెంబర్25(జై భీమ్ న్యూస్):**


పీఆర్సీ పునర్నిర్మాణం, బకాయిల చెల్లింపు అంశాలపై ఏపీ శాసనమండలిలో వాడీవేడిగా చర్చ సాగింది. వైకాపా ఎమ్మెల్సీల ప్రశ్నలకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమాధానమిచ్చారు. ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్ సొమ్మునూ వైకాపా ప్రభుత్వం దారి మళ్లించిందని ఆరోపించారు. ఉద్యోగులకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిల చెల్లింపునకు దశలవారీగా చర్యలు తీసుకుంటున్నట్లు- తెలిపారు. ఈ క్రమంలో ఉద్యోగుల సమస్యలపై మంత్రి పయ్యావుల కేశవ్ ఇచ్చిన సమాధానంపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి మోసపూరితమైన మాటలు నమ్మి ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఓటు వేశారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఉద్యోగులను , ప్రజలను కూటమి ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఉద్యోగుల ఆవేదనకు మద్దతు తెలుపుతూ సభ నుంచి వాకౌట్ చేస్తున్నామంటూ బొత్స సత్యనారాయణ సభ నుంచి వెళ్లిపోయారు. అంతకుముందు మంత్రి పయ్యావుల ఉద్యోగుల సమస్యలపై మాట్లాడుతూ గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల గత సర్కార్ దుర్మర్గంగా వ్యవహరించిందన్నారు. ఉద్యోగుల జీపీఎఫ్‌ను వివిధ అవసరాలకు వాడుకుని... ఇప్పుడు ఉద్యోగుల విషయంలో మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు- ఉందని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం ఉద్యోగులకు రివర్స్ పీఆర్సీ ఇచ్చిందన్నారు.ఐఆర్ కంటే తక్కువగా 23 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి అన్యాయం చేశారని.. కరోనా పేరు చెబుతూ ఉద్యోగుల ఫిట్‌మెంట్‌ను వైసీపీ సర్కార్ తగ్గించిందని విమర్శించారు. ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని స్పష్టం చేశారు. ఉద్యోగులకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిల చెల్లింపునకు దశలవారీగా చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం విషయంలో కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. ఉద్యోగుల వేతనాల పెంపు కోసం పీఆర్సీ కమిషన్ నియామకంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. సరైన సమయంలో సీఎం చంద్రబాబు పీఆర్సీ నియామకంపై చర్యలు తీసుకుంటారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి

**కాత్యాయినీగా దర్శనమిచ్చిన అమ్మవారు**

**విజయవాడ,సెప్టెంబర్25(జై భీమ్ న్యూస్):**

దేవీ మహాత్మ్యంలో దుర్గామాత తొమ్మిది రూపాలలో ఒక రూపం కాత్యాయనీ దేవి. పురాణాల ప్రకారం ఈ అవతారం మహర్షి కాత్యాయనుడు చేసిన దీర్ఘ తపస్సు ఫలితంగా ప్రత్యక్షమైంది. అశుభశక్తుల వినాశనం, సత్యధర్మాల స్థాపన కోసం శక్తి స్వరూపిణి కాత్యాయనీ అవతరించింది.మహిషాసురుడు అనే రాక్షసుడు లోకాలను జయించి, దేవతలను తరిమికొట్టాడు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు అతని మీద యుద్ధం చేయలేకపోయారు. అప్పుడు వారి శక్తులన్నిటినీ సమన్వయించి కాంతిరూపిణిగా కాత్యాయనీని సృష్టించారు. మహర్షి కాత్యాయనుని ఆశ్రమంలోనే ఆమె అవతరించిందని చెప్పబడుతుంది. అందువల్ల ఈ అవతారం కాత్యాయినీ అనే పేరుతో ప్రఖ్యాతి పొందింది.పురాణ గాథల ప్రకారం కాత్యాయనీ దేవి సింహవాహనంపై ఆరూఢమై, చతుర్భుజాలతో, ఒక చేతిలో ఖడ్గం, మరొక చేతిలో త్రిశూలం, మూడో చేతిలో కమలం, నాలుగో చేతితో అభయముద్రలో భక్తులకు రక్షణ వాగ్దానం చేస్తుంది. ఆమె దివ్య కాంతి రాక్షససేనలను సమూలంగా నాశనం చేసి, మహిషాసురుని సంహరించింది. శారదా నవరాత్రుల్లో ఆరవ రోజున కాత్యాయనీ అమ్మవారిని పూజించడం ముఖ్యంగా సూచించబడింది. పురాణ వచనాల ప్రకారం ఆమెను ఆరాధించే వారు..అడ్డంకుల తొలగింపును,వివాహయోగ ప్రాప్తిని, శారీరక-మానసిక ఆరోగ్యాన్ని,ఆధ్యాత్మిక శక్తిని పొందుతారని నమ్మకం.ప్రత్యేకించి వివాహయోగం ఆలస్యమవుతున్న యువతులు కాత్యాయనీ వ్రతాన్ని ఆచరించితే త్వరితగతిన శుభముహూర్తం లభిస్తుందని స్కాంద పురాణం, మార్కండేయ పురాణం గాథలు సూచిస్తున్నాయి.ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో ప్రతి సంవత్సరం నవరాత్రుల నాల్గవ రోజు కాత్యాయనీ ఆలంకారం ఘనంగా జరుగుతుంది. తెల్లని పట్టు- వస్త్రాలలో, సింహవాహనంపై దివ్యరూపంలో అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. దేవాలయ పరిసరాలు జై కాత్యాయనీ మాతా నినాదాలతో మారుమ్రోగాయి.



# ఓజీ షోలో విషాదం

### స్పీకర్స్ పడిపోవడంతో వ్యక్తికి గాయాలు

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' సినిమా విడుదల సందర్భంగా భద్రాచలంలోని ఏషియన్ థియేటర్‌లో విషాదం చోటు చేసుకుంది. ఓజీ సినిమా చూసేందుకు వచ్చిన అభిమానుల కోలాహలం కారణంగా థియేటర్‌లోని భారీ సౌండ్ స్పీకర్లు కూలిపోయాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు అభిమానులకు తీవ్ర గాయాలు కాగా.. స్థానికులు వెంటనే స్పందించి వారిని ఆసుపత్రికి తరలించారు. ఓజీ సినిమా ప్రీమియర్ షో సందర్భంగా థియేటర్ ఆవరణలో అభిమానులు పెద్ద ఎత్తున కేకలు వేస్తూ, డ్యాన్సులు చేస్తూ హంగామా సృష్టించారు. అయితే ఈ క్రమంలోనే థియేటర్‌లోని గోడకు అమర్చిన భారీ సౌండ్ సిస్టమ్ స్పీకర్లు కిందపడినట్లు సమాచారం. ఇక స్పీకర్లు నేరుగా కింద ఉన్న ఇద్దరు అభిమానులపై పడటంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే ప్రమాదానికి అసలు కారణం థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యమే అని అభిమానులు తీవ్ర స్థాయిలో ఆరోపిస్తున్నారు. థియేటర్లో ఉన్న సామర్థ్యం కంటే దాదాపు 1200 మందికి పైగా ప్రేక్షకులను లోపలికి అనుమతించారని అభిమానులు మండిపడుతున్నారు. అభిమానుల ప్రాణాలతో చెలగాటం ఆడిన థియేటర్ యాజమాన్యంపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# షారూక్ ఖాన్‌పై పరువునష్టం కేసు



మాజీ నార్కోటిక్స్ ఆఫీసర్ సమీర్ వాంఖడే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్‌తో పాటు నటుడు షారూక్ ఖాన్‌పై ఆయన పరువు నష్టం కేసు వేశారు. ఆర్యన్ ఖాన్ డైరెక్ట్ చేసిన వెబ్‌సిరీస్‌లో నార్కోటిక్స్ ఆఫీసర్ పాత్రను తప్పుగా చూపించినట్లు ఆయన ఆరోపించారు. షారూక్‌తో పాటు రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ నుంచి వాంఖడే రెండు కోట్ల నష్టపరిహారాన్ని కోరాడు. తనకు వచ్చే నష్టపరిహారాన్ని టాటా మెమోరియల్ క్యాన్సర్ ఆస్పత్రికి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆ వెబ్ సిరీస్‌లో యాంటీ డ్రగ్ ఎన్‌పోర్స్‌మెంట్ ఏజెన్సీలను నెగటివ్ పాత్రలో చూపించినట్లు ఆరోపించారు. ప్రజా వ్యవస్థలపై విశ్వాసం కోల్పోయే రీతిలో ఆ సిరీస్ ఉన్నట్లు పేర్కొన్నారు. ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సిరీస్‌లో ఓ క్యారెక్టర్‌ను సమీర్ వాంఖడే ప్రేరణతో తీశారు. బాలీవుడ్ పార్టీ జరుగుతున్న ప్రదేశానికి వచ్చిన ఆ ఆఫీసర్ ఎవరు డ్రగ్స్ తీసుకుంటున్నారో ఆరా తీస్తాడు. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి ఆ వెబ్‌సిరీస్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. సమీర్ వాంఖడే గౌరవానికి భంగం కలిగించే రీతిలో కావాలనే పాత్రను సృష్టించారని వాంఖడే తన స్టేట్మెంట్‌లో తెలిపారు. సమీర్ వాంఖడే, ఆర్యన్ ఖాన్‌కు చెందిన కేసు ప్రస్తుతం ముంబై హైకోర్టులో ఉందని వాంఖడే వాంగ్మూలం ద్వారా తెలిసింది. 2021, అక్టోబర్ 3వ తేదీన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఆర్యన్ ఖాన్, అయాజ్ మర్చెంట్, మున్మున్ దమేచాను అరెస్టు చేసింది. నిషేధిత డ్రగ్స్‌ను కలిగి ఉన్నట్లు, అమ్ముతున్నట్లు కేసు బుక్ చేశారు. ఓ క్రూయిజ్ షిప్‌ను రెయిడ్ చేసిన తర్వాత ఆ షిప్‌లో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో 20 మందిని అరెస్టు చేశారు. ఆ కేసు దర్యాప్తును సమీర్ వాంఖడే చూశాడు. ఆర్యన్ ఖాన్25 రోజుల పాటు జైలుశిక్ష అనుభవించాడు. ఆ తర్వాత బెయిల్ దొరికింది. 2022, మే నెలలో ఆర్యన్ ఖాన్‌పై ఉన్న కేసుల్ని కొట్టిపారేశారు. నార్కోటిక్స్ ఆఫీసర్ వాంఖడేను బ్లాక్‌మెయిల్ ఆరోపణల కింద విధుల నుంచి తొలగించారు.



# సమంత వాచ్ ధర అంత ఉంటుందా..?

తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో తన నటనతో పాటు స్టైలిష్ ఫ్యాషన్ సెన్సేషన్‌గా నిలిచిన అందాల తార సమంత తాజాగా కొత్త లగ్జరీ వాచ్ ధరించి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. ఇటీవల సమంత సినిమాల కన్నా కూడా బ్రాండ్లని ప్రమోట్ చేస్తూ ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. తాజాగా ఒక లగ్జరీ వాచ్ ను ధరించిన సామ్ అందుకు సంబంధించిన ఫొటోలను షేర్ చేయగా,ఇవి నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.అయితే సమంత ధరించిన ఆ వాచ్ అందరి దృష్టిని ఆకర్షించగా, అది ఏ కంపెనీది..? దాని ధర ఎంత ? అంటూ గూగుల్ లో ఆరా తీస్తున్నారు . ఈ క్రమంలో సమంత ధరించిన వాచ్ ట్రాపేజ్ ఆకారంలో ఉండే పియాజెట్ 60 జువెలరీ వాచ్ కాగా , దీని రేటు సుమారు రూ.30 లక్షలకు పైగా ఉంటుందని తెలుస్తోంది. ఇది తెలుసుకున్న నెటిజన్లు అవాక్కవుతున్నారు. గతంలోనూ సమంత పలు స్టైలిష్ అండ్ లగ్జరీ వాచెస్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె ఎక్కువగా బల్గారీ సర్పెంటీ వాచ్ (రూ. 45 లక్షలకు పైగానే) ధరించి కనిపిస్తుంటుంది. మొత్తానికి సమంత ఈ కొత్త వాచ్‌తో హాట్ టాపిక్ అయింది. ఇక సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న "మా ఇంటి బంగారం" సినిమాలో నటిస్తోంది. అంతేకాదు, రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రూపొందుతోన్న వెబ్ సిరీస్ "రక్త బ్రహ్మాండ్" లోనూ సమంత తన నటనా ప్రతిభను చాటేందుకు కృషి చేస్తుంది. ఇకపోతే సమంత–రాజ్ జంట ప్రేమ వ్యవహారం ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ముంబై బాంద్రాలోని ఓ జిమ్ నుంచి కలిసి బయటకు రావడం, ఒకే కారులో వెళ్లిపోవడం వంటివి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఇద్దరి మధ్య ఏదో నడుస్తుందని, త్వరలోనే వివాహం చేసుకోవడం ఖాయం అని అంటున్నారు. కొన్నాళ్లుగా వీరి రిలేషన్ గురించి అనేక వార్తలు వస్తున్నా కూడా సమంత కాని, రాజ్ కాని స్పందించింది లేదు.

# జయం రవికి మరో షాక్



### ఇంటిని వేలం వేయనున్న బ్యాంకు

తమిళ నటుడు జయం రవి(రవి మోహన్) మరోసారి వార్తల్లోకెక్కాడు. ఇప్పటికే తన భార్య ఆర్తితో విడాకుల వివాదం కోర్టులో నడుస్తుండగా.. తాజాగా అతడి ఇల్లు వివాదంలో చిక్కుకుంది. చెన్నైలోని ఇంజంబక్కంలో ఉన్న ఆయన ఇంటిని వేలం వేయడానికి బ్యాంకు అధికారులు సిద్ధమయ్యారు. ఈ ఇంటికి సంబంధించి జయం రవి తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించకపోవడంతో ప్రైవేటు బ్యాంక్ అధికారులు ఆయన ఇంటికి వేలం నోటీసులను అంటించారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్త కోలీవుడ్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే.. జయం రవి తన ఇంటి కోసం ఒక ప్రైవేటు బ్యాంక్ నుంచి పెద్ద మొత్తంలో గృహ రుణం తీసుకున్నట్లు సమాచారం. ఈ రుణానికి సంబంధించిన నెలవారీ ఈఎంఐలను ఆయన చెల్లించకపోవడంతో వడ్డీతో కలిపి సుమారు రూ.7.60 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయినట్లు బ్యాంకు జారీ చేసిన నోటీసులో స్పష్టంగా పేర్కొన్నారు. అయితే ఈ రుణం చెల్లించమని బ్యాంక్ యాజమాన్యం గతంలో పలుమార్లు జయం రవికి నోటీసులు పంపించింది. కానీ వాటికి జయం రవి స్పందించకపోవడంతో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఆస్తులు అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ కింద ఈ ఇంటిని వేలం వేసి తమ బకాయిలను వసూలు చేసుకోవడానికి బ్యాంక్ అధికారులు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తుంది.

# ఏ సర్టిఫికెట్ సినిమాకు పిల్లాడితో ఎమ్మెల్యే మాధవి

### పలువురు నెటిజన్ల విమర్శలు

పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన ఓజీ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాకు సెన్సార్ బోర్డు 'ఏ' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. దీంతో 18 సంవత్సరాలు పైబడిన వ్యక్తులు మాత్రమే ఓజీ సినిమా చూడడానికి వీలు ఉంది. అయితే సెన్సార్ ఇచ్చిన నిబంధనలను పక్కనపెట్టి.. ఈ సినిమాకు పిల్లలను అనుమతించినట్లు తెలుస్తుంది. తాజాగా ఈ సినిమాకు జనసేన ఎమ్మెల్యే మాధవి లోకం వెళ్లగా.. అక్కడ సినిమా చూసిన అనంతరం ఓజీ చూశాను అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. అయితే ఈ పోస్ట్‌లో ఒక చిన్నపిల్లవాడు కనిపిస్తున్నాడు. దీంతో సెన్సార్ ఏ సర్టిఫికెట్ ఇచ్చిన సినిమాకు పిల్లలను ఎలా అనుమతించారంటూ అటు థియేటర్ యాజమాన్యంతో పాటు ఇటు జనసేన ఎమ్మెల్యే మాధవిని నెటిజన్లు విమర్శిస్తున్నారు. కొందరూ అయితే పిల్లలను ఏ రేటింగ్ సినిమాకు తీసుకురాకుడదని తెలియదు. నువ్వు ఒక ఎమ్మెల్యే అంటూ కామెంట్లు పెడుతున్నారు.